

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

కబేలా స్థలాన్ని రక్షించాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్

వివరాలు మెయిన్‌లో..







నవంబర్ 4, 5 తేదీల్లో హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లో సన్నాహకంగా ఇండియన్ రేసింగ్ లీగ్ ఫార్ములా రేసింగ్ జరగనుంది. ఈ ఈవెంట్ కోసం ట్రాక్‌ను సిద్ధం చేస్తున్నారు. అందుకు కోసం ట్రాక్ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

ఎన్నికలకు అంతా సిద్ధం

- 24 గంటల పాటు కేంద్ర బలగాలతో నిఘా
- 15 నియోజకవర్గాల్లో 105 బృందాల ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జీహెచ్‌ఎం అధికారులు అంతా సిద్ధం చేశారు. నవంబర్ 3నుంచి నామినేషన్ల పర్వం మొదలు కానుండడంతో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికే నియోజకవర్గానికి మూడు బృందాలు 24 గంటల పాటు నిఘా ఉండే విధంగా 105 బృందాలను ఏర్పాటు చేశారు. వారికి తగిన శిక్షణ ఇచ్చారు. టీమ్‌లో సగం మందిని కేంద్ర బలగాలను ఏర్పాటు చేశారు. వివిధ పార్టీలు, అభ్యర్థులు మీడియా ద్వారా ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తున్న వారిపై దృష్టి సారించారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించిన వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా నగదు, మద్యం, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు 128 కేసులను నమోదు చేశారు. 10 లక్షలు



కంటే ఎక్కువ నగదు సీజ్ చేసిన 12 కేసులను ఐటీకి నివేదిక అందించారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ దాఖలు ప్రారంభం కానుండడంతో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అభ్యర్థుల అఫిడవిట్ విషయంలో జాగ్రత్తగా తీసుకుంటున్నారు. ఎలాంటి అవాఛంనీ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆర్ ఓ గదిలో సీసీ టీవీలను ఏర్పాటు చేసి డీ.ఈ.ఓ పర్యవేక్షణ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు వీడియోగ్రఫీ, ఆడియో ఆర్.ఓ ఆఫీస్‌లో బయట కరెక్ట్ వాల్ క్లాక్ ఏర్పాటు చేయనున్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి : రోనాల్డ్ రోస్

రానున్న అసెంబ్లీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు మిగతా 12లో...

నాగోల్‌లో
అనుమానస్పద స్థితిలో బాలుడు మృతి

- ఆదివారం అదృశ్యమైన బాలుడు
- నీటి కుంటలో మృతదేహం లభ్యం

నవతెలంగాణ- నాగోల్



హైదరాబాద్ నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది అదశ్యమైన ఓ బాలుడు నీటి గుంతలో పడి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌కు చెందిన నిశాధ్ పెయింటర్‌గా పని చేసుకుంటూ 15 సంవత్సరాలుగా తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నాగోల్ డివిజన్‌లోని జైపూర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. నిషాద్ చిన్న కుమారుడు మనీష్ (12) ఆదివారం మధ్యాహ్నం సమయంలో చేతిలో గోధుమ పిండిని తీసుకొని తల్లిదండ్రులకు తెలియకుండా ఇంటి నుంచి వెళ్లాడు. రాత్రి 9 గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో గమనించిన తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. దాంతో నిషాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను పరిశీలించి ముగ్గురు పిల్లలను విచారించగా బాలుడు నీటి కుంటలో పడిపోయాడని తెలిసింది. దాంతో సోమవారం ఉదయం డీఆర్‌ఎఫ్ బృందం సహాయంతో నీటికుంటలో బాలుడి మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'పొట్టకూటి కోసం వచ్చి కన్నపేగును పోగొట్టుకున్నాం'

తమ సొంత ప్రాంతాన్ని వదిలి పొట్టకూటి కోసం వచ్చి కన్న పేగును పోగొట్టుకున్నామని బాలుడి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఎన్నో ఆశలతో తాము కష్టపడ్డా తమ పిల్లలు కష్టపడకూడదని తమ ప్రాంతం నుంచి బతుకు తెరువు కోసం ఇక్కడికి వచ్చి జీవనోపాధిని పొందుతూ చదివిస్తున్నామని.. అయితే తమ ఆశలన్నీ నీరు గారి పోయాయని వారు ఆవేదన చెందారు.

హవాలా రాకెట్ గుట్టురట్టు



- రూ.34,50,000 నగదు స్వాధీనం
- ముగ్గురు అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాంగోపాల్‌పేట్ పరిధిల్లో హవాలా రూపంలో డబ్బులు తీసుకెళ్తున్న ముగ్గురిని సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 34,50,000నగదు, కారుతోపాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం టాస్క్‌ఫోర్సు డీసీపీ నితికా పంత్ తెలిపిన వివరాల మేరకు శివరాంపల్లికి చెందిన శివాంశు రాయ్, భవేష్ కుమార్ జైన్‌లు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. వీరి వద్ద మహమ్మద్ మన్సూర్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని హవాలా వ్యాపారం చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ బీ.రాజునాయక్ ప్రత్యేక నిఘా వేశారు. నల్లగుట్టా కిమ్స్ ఆస్పత్రి వద్ద కారులో నగుదును తీసుకెళ్తున్న సమయంలో నిందితులను అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులను రాంగోపాల్‌పేట్ పోలీస్‌లకు అప్పగించారు.

ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి వీడియో సమావేశంలో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ వీడియో సమావేశంలో జరిగిన అంశాలను జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికీ తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు



అప్రమత్తంగా ఉండాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండో ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవీఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వివరించారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు. పోస్టల్ మిగతా 9లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

బహుజనులకు న్యాయం బీఎస్పీతోనే సాధ్యం

- బీఎస్పీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పోచగారి నరేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

బహుజనులకు న్యాయం బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పోచగారి నరేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గం, ముషీరాబాద్ డివిజన్, బాపూజీనగర్, అంబేద్కర్‌నగర్ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు బీఎస్పీ అధికారంలో కొస్తే నేరవేర్చే హామీలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకుల పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న పార్టీలను ఓడించాలి

- భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) పిలుపు



నవతెలంగాణ - ముషీరాబాద్

కార్మిక హక్కులను కాలరాస్తూ, నూతన కార్మిక చట్టాలను అమలు చేసే రాజకీయ పార్టీలను ఓడించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి. కృష్ణ కె. సూర్యం అన్నారు. విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో (ఐఎఫ్‌టియు) నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి. కృష్ణ కె. సూర్యం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హడావుడి ప్రారంభమైందని కార్మిక వర్గం ముందుకు ఓట్ల కోసం వచ్చే నాయకులను, పార్టీలను నిలదీయమని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు నష్టం చేసే, ద్రోహం చేసే నూతన చట్టాలను తీసుకు వచ్చింది. రాజ్యాంగబద్ధంగా పాలన చేస్తామని చెప్పి రాజ్యాంగానికి వ్యతిరేకంగా సమ్మె హక్కును, సంఘటితమై కార్మికులు డిమాండ్ చేసే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలను ఓడించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ఎల్.పద్మ యం.నరేందర్, సహాయ కార్యదర్శులు కె. రాజన్న జి. రామయ్య వెంకటేశ్, ఐఎఫ్‌టియు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కార్యదర్శి వి. ప్రవీణ్, ఉపాధ్యక్షులు వి. కిరణ్, రవి, అరుణ్ కుమార్, కిరణ్, వెంకన్న, ముత్తన్న, మధుసూధన్ రెడ్డి, సుధాకర్, మల్లేశం. లక్ష్మణ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- పర్మిషన్, ఫైర్ సేఫ్టీ లేకుండానే నడిపిస్తున్న కళాశాలలు
- తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్
- రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంక్యా నాయక్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మాదాపూర్, కావూరిహిల్స్ జోన్లలోని కార్పొరేట్ కళాశాలలైన శ్రీ చైతన్య, వేద వ్యాస్, నారాయణ జూనియర్ కళాశాల, బాసర శరాణి వంటి కళాశాలల్లో పర్మిషన్, ఫైర్ సేఫ్టీ లేకుండా కళాశాలలను నడిపిస్తున్నాయని, ఆ కళాశాలలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గుండ్ల కార్తీక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాయచూర్ శరణ్ కుమార్ విద్యాశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం పర్మిషన్, ఫైర్ సేఫ్టీ లేకుండా నడిపిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డిఐఈఓ) వెంక్యా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదాపూర్ జోన్‌లో దాదాపు 20 నుంచి 30 కార్పొరేట్ కళాశాలలకు పర్మిషన్, ఫైర్ సేఫ్టీ లేకుండా ఒక్కో కళాశాలలో వేల మంది విద్యార్థులను చేర్చుకుని కళాశాలలు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కావూరిహిల్స్ జోన్ లోని శ్రీ చైతన్య, వేద వ్యాస్, నారాయణ, బాసర కళాశాలల్లో ఇష్టం వచ్చినట్లు రెండు నుంచి మూడు లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఈ కళాశాలలకు నోటీసులు ఇచ్చి, మూసివేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రంగారెడ్డి జిల్లా నాయకులు గుగులోతు మల్లికార్జున్, సుజిత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల చిన్నారులకు ప్రత్యేక శిక్షణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

చెవులు వినిపించని (చెవిటి) మాటలు రాని (మూగ) చిన్నారులకు స్పీచ్ థెరపీ, ఫిజియో థెరపీ అందిస్తున్నామని నాంపల్లి మండల భవిత కేంద్రం ఐ.ఇ.ఆర్.పీలు వి.అమరావతి, సీ.రజినీలు అన్నారు. నాంపల్లి మండల గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఆలియా పాఠశాల ఆవరణలో భవిత కేంద్రం మానసిక వైకల్యాలు ఉన్న చిన్నారుల్లో వెలుగులు నింపే భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవిత కేంద్రంలో మానసిక వికలాంగుల చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. చిన్న వయసు నుంచి 14 ఏళ్ల లోపు చిన్నారులకు ఈ కేంద్రంలో శిక్షణ అందిస్తున్నామన్నారు. సరిగ్గా కూర్చోలేని వారికి సిపి చైర్, నడవలేని వారికి వీల్ చైర్లను అందిస్తూ అందిస్తున్నారు. నరాల బలహీనత ఉన్న వారికి రో లెటర్ స్పీచ్ ఫిజియోథెరపీ అందిసున్నామన్నారు. ఎలాంటి వైకల్యం ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు నాంపల్లి మండల పరిధిలో ఉన్న ఈ భవిత కేంద్రంలో వారి పిల్లలను చేర్పించవచ్చని సూచించారు. పిల్లలకు ప్రత్యేక అవసరాల వినికిడి పరికరాలు, నడవలేని వారికి విల్ చైర్లు ఇప్పిస్తామన్నారు. చిన్నారులకు బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. వికలాంగుల చిన్నారులు పాస్ ఫోటో, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు.

పంపింగ్ మెయిన్‌కు భారీ లీకేజీ

- పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా బంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా వాటర్ సప్లై పథకం ఫేజు - 2 లో భాగంగా పటాన్ చెరు నుంచి హైదర్ నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. మరమ్మత్తు పనులు చేస్తున్న నేపథ్యంలో వచ్చే నెల 1న బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు గురువారం ఉదయం 6 గంటల వరకు పలు డివిజన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. వినియోగదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జలమండలి అధికారులు కోరారు.

వివిధ ప్రాంతాలు : 1) ఓ అండ్ ఎం డివిజన్ - 6 : ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్ (లోప్రెజర్‌తో నీటిసరఫరా). 2) ఓ అండ్ ఎం డివిజన్ - 8: హష్టేక్ పాయింట్లు, బల్క్ కనెక్షన్లు. 3) ఓ అండ్ ఎం డివిజన్ - 9 : కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్య నగర్ కాలనీ, వసంత్ నగర్. 4) ఓ అండ్ ఎం డివిజన్ - 15 : ఆర్సీపురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగం పల్లి, చందా నగర్, గంగారం, దీప్తి శ్రీ నగర్, మదీనాగూడ, మియాపూర్. 5) ఓ అండ్ ఎం డివిజన్ - 24 : బీరంగూడ, అమీన్ పూర్, బొల్లారం.

'గౌడ జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించాలి'

- గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో అత్యధిక శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్న గౌడ సామాజిక వర్గానికి జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించి న్యాయం చేయాలని గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీలు గౌడలకు కేవలం మూడు, నాలుగు సీట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో దాదాపు 30 నియోజకవర్గాల్లో 50 నుండి 75 వేల మంది ఉన్నారని తెలిపారు. మిగతా నియోజకవర్గాల్లో దాదాపు 25 నుండి 40 వేల వరకు గౌడ సామాజిక ఓటర్లు ఉన్నప్పటికీ తగిన ప్రాధాన్యత ప్రధాన పార్టీలు కల్పించకపోవడం అన్యాయమన్నారు. గౌడలు గెలిచే స్థానాల్లో గౌడలకు కాకుండా వేరే వర్గాల వారికి సీట్లు కేటాయించడాన్ని ఖండిసున్నామన్నారు. పార్టీలకు అతీతంగా గౌడ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. గౌడ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా 'గోపా' కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ విషయమై 'గోపా' అన్ని జిల్లా, మండల స్థాయి యూనిట్ల కార్య వర్గాలన్నింటికీ సూచనలు చేసిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి డా.బండి సాయన్న, కోశాధికారి మొగిలి, నాయకులు రఘునాథ్ గౌడ్, ముంజ వెంకట్ రాజన్, ప్రసాద్, సైదులు, వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన అంతమై, ప్రజాస్వామ్య పాలన రాబోతుంది



- కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవ తెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో కుటుంబ పాలన అంతమై, ప్రజాస్వామ్య పాలన రాబోతుందని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్, బాగ్‌లింగంపల్లి లో కృష్ణ కాలనీ, బాకారం పటాన్ బస్తి, దయార్ మార్కెట్, గంగపుత్ర సంఘం, మోహన్ నగర్ కృష్ణానగర్ తదితర బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని, ఆ దిశగా ఈ ఎన్నికల ఫలితాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణాన్ని తీర్చుకోవాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిస్థాయిలో అడుగంటిందన్నారు. డ్రైనేజీ సమస్య మంచి నీటి సమస్య ముషీరాబాద్‌లో తీవ్ర స్థాయిలో ఉందని తెలిపారు. ఈ పాదయాత్రలో అనిల్ కుమార్ యాదవ్, కల్పన యాదవ్, అంజి యాదవ్, మెడి సురేష్, పట్నం నాగభూషణం, పెండం శ్రీనివాస్, జనిగా శ్రీనివాస్, లింగం గుప్తా, పాల్గొన్నారు.

'కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌ను కలిసిన కలహర్ రెడ్డి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌ను నోవాటెల్ హోటల్‌లో అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ (సబస్) సభ్యులు, శబరిమల దేవస్థానం ట్రావెన్కోర్ బోర్డు సభ్యులు వరకాంతం కలహర్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం శివ కుమార్‌తో పలు రాజకీయ విషయాలపై చర్చించినట్లు కలహర్ రెడ్డి తెలిపారు.

సరైన ఆధారాలు లేని నగదు పట్టివేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.5,83,500 రూపాయలను స్పెషల్ వాహనాల తనిఖీ స్క్వాడ్ పట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు వివరాలు వెల్లడించారు. సోమవారం 2 గంటల సమయంలో రహమత్ నగర్ లోని జవహర్ నగర్ లో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ శంకర్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో టీఎస్ 35- 3360 కారులో ఒక అట్టపెట్టెను తనిఖీ చేయగా అందులో నగదు ఉన్నట్లు తెలిపారు. పట్టుకున్న నగదుకు సరైన ఆధారాలు లేకపోవడంతో దగ్గరలోని మధురనగర్ పోలీస్‌స్టేషనుకు తరలించినట్లు వారు తెలిపారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ముస్లీంల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్‌మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, అటువంటి వ్యక్తికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ముక్తకంఠంతో ప్రకటించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే నియో జకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కరించామని చెప్పారు. అభివృద్ధిలో సనత్‌నగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు. ముస్లీంలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే పరిష్కారం అయ్యాయని తెలిపారు. బేగంపేటలో ముస్లీం ఖబరస్తాన్‌ను నిర్మించాలని ఎన్నో సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తూ వస్తున్నా గత నాయకులు కేవలంఓటు బ్యాంకుగానే ఉపయోగి ంచుకున్నారు తప్ప వారి కోరికను నెరవేర్చలే దని విమర్శించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సహకారంతో 2ఎకరాల స్థలం, నిర్మాణ పనుల కోసం 3 కోట్ల రూపా యలను మంజూరు చేయించి వారి దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న పలువురు ముస్లీం ప్రముఖులు మాట్లా డుతూ గతంలో ఉన్న నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే తమ వద్దకు వచ్చే వారని, తాము సమస్యను విన్నవించేందుకు వెళ్ళాలంటే అందుబాటులో ఉండేవారు కాదని చెప్పారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం మా బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, ముస్లీం మైనార్టీ నాయకులు ఖలీల్, నోమాన్, అఖిల్, ఫహీం, రజాక్, అబ్బాస్, ఆరీఫ్, కరీం లాలా, ఫాజిల్, యాసిన్, జావీద్, జమీర్, గౌస్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో ప్రతీ ఇంటితో తమకు అనుబంధం

డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్.. ప్రచారంలో పజ్జన్నకు ఘన స్వాగతం

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్పీకర్, సికిం ద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం మెట్టుగూడ డివిజన్‌పరిధిలో వివిధ బస్తీలు, కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. మెట్టుగూడ కార్పొరేటర్ రాసురి సునీత రమేష్ తో కలిసి డీబీఆర్ గల్లీ,మైలారగడ్డ, ఎస్‌వీఎస్‌గల్లీ, పాండ బస్తీ, పార్థీబస్తీ,దూద్ బావి, చింతబావి, శ్రీదేవి థియేటర్, చిలకలగూడ, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, ప్రాంతాల్లో పాదయాత్రను నిర్వహించి, ఓటర్లను కలుస్తూ వారిని పలకరిస్తూ ముందుకు సాగారు. అన్ని కాలనీలు, బస్తీలలో పద్మారావు గౌడ్ కు స్థానికులు స్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు. మెట్టుగూడ కార్పొరేటర్ సునీత తో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ యువ నేతలు, మెట్టుగూడ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో గత 10 సంవత్సరాల కాలంలో ప్రతి కుటుంబం తో సాన్నిహిత్యాన్ని ఏర్పరుచుకున్నామని తెలి పారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ అభివృద్ధి పనులను కూడా చేపడుతున్నామనితెలిపారు. తమ కార్యాలయం ద్వారా నిరంతం ప్రజలతో సంబంధాలను ఏర్పరుచుకున్నామని, ఎన్నికల్లో తమకే మద్దతు తెలపాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కోరారు.

ఎల్ఐసీ ఏజెంట్‌లపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- ఎల్ఐసీ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎల్ఐసీ ఏజెంట్‌లను కించపరిచే విధంగా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని ఆ వ్యాఖ్యలను వ్యాఖ్యలను ఖండిస్తున్నా మని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 1964 (సౌత్ సెంట్రల్ జోన్) సెక్రటరీ జనరల్ ఎస్‌బీ శ్రీనివాస్ చారి తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధి కోసం ఎల్ఐసీ ఏజెంట్లు కీలకపాత్ర పోషిస్తున్నారని, అటువంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌కు తగదని ఆయన అన్నారు. వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఎస్ మూర్తి, బి.శ్రీరామ్, బి.ఎన్‌చారి, శ్రీనివాస్, సీతారాం, ఉదయ భాను, వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో నియోజకవర్గాలలో పోటీ

- జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావుగౌడ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో జైస్వ రాజ్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో ఉద్యమ స్ఫూర్తితో పోటీ చేస్తామని పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావుగౌడ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ మొదటి విడతలో 11 మంది జాబితా, రెండవవిడతలో 53 మందికి సంబంధించిన జాబితాను విడుదల చేశారు. అనంతరం పార్టీ నాయకులు పరుశురాములు గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం గత 60 సంవత్సరాలుగా అనేక బలిదా నాలు కొట్లాటలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ భౌగోళికంగా విభజన జరిగింది. కానీ సామాజికంగా, అసమా నతలు పోలేదన్నారు. 2014, 2018 మ్యానిఫెస్టోలో కేజీ టు పీజీ విద్య ఉచితంగా ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని అమలు పరచడంలో విఫలమై ందన్నారు. ప్రతిపక్ష నాయ కులు విధానపరంగా ముం దుకు రావడంలేదని దుయ్యబట్టారు. జై స్వరాజ్ పార్టీ రాజ్యాధికార అనంతరం రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని కోటీశ్వరులు చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు గంగిరెడ్డి మల్లారెడ్డి, శ్రీనివాస్ బాబు, రాజ్ కిరణ్, రాజేంద్ర ప్రసాద్‌లతోపాటు అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.

తనిఖీల సందర్భంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

- 50 వేలకు మించి నగదు తీసుకెళ్లినచో సంబంధిత రిసిప్ట్‌లుండాలి
- నోడల్ ఆఫీసర్ ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లు తనిఖీల సందర్భంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలనిఎం.సీ.సీనోడల్ ఆఫీసర్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో స్టాటిక్ సర్వేలెన్స్‌టీమ్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుండి సంబంధిత నియోజకవర్గాల్లో ఎస్. ఎస్.టి టీమ్‌లుతమ విధులను నిర్వహించా లని తెలిపారు. ప్రతి రోజు మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు పని చేయాలని తెలిపారు. ఈ టీమ్ లు విధులకు హాజరైన సమయంలో వీడియో గ్రఫీ ద్వారా తమ పేరు, లోకేషన్ నమోదు చేయాలని తెలిపారు. తనిఖీలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు పంపించాలని తెలిపారు.స్టాటిక్ టీమ్‌ల వాహనాలకు జీ.పీ.ఎస్, సీసీ కెమెరాలు అమర్చబడి ఉంటాయని తెలిపారు. తనిఖీల సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించా లని తెలిపారు. ఎలక్షన్ సంబంధిత నగదు, బంగారం, లిక్కర్ లను సీజ్ చేసి ఎస్.హెచ్.ఓ ద్వారా రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలిపారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ గ్రీవెన్ సెల్ ద్వారా సీజ్ చేసిన నగదు ను తగిన డాక్యు మెంట్లు పరిశీలించి రిలీజ్ చేయబడుతుందని తెలిపారు. పది లక్షల కంటే ఎక్కువ నగదును ఇన్ కంట్యాక్స్ అధికారులకు రెఫర్ చేయాలని తెలిపారు. లిక్కర్‌కు సంబంధించి ఒకరికి ఆరు బాటిల్స్ మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందు



సభలు, సమావేశాల పై నిషేధం ఉంటుందని తెలిపారు.ఎం.సి.సిలో భాగంగా ఎవరి ఇంటోనైనా నగదు ఉన్నట్టు సమాచారం అందినా ఆ సమాచారాన్ని ఐటీ అధికారులకు తెలియజేయాలని, కానీ లోపలికి ప్రవేశించకూడదని తెలిపారు.నోడల్ ఆఫీసర్ అకౌంట్ శరత్ చంద్ర మాట్లాడుతూఎం.సీ.సీలో భాగంగా ఎస్.ఎస్.టిలు సీజ్‌రికార్డ్‌ను తప్పనిసరిగా చేయాలనితెలిపారు.రూ.50వేలకుమించి నగదు తీసుకెళ్లినచో సంబంధిత రిసిప్ట్‌లు, ఇన్ వా యిస్, బిల్స్ తనిఖీ అధికారులకు చూపించాలన్నారు.

ఉద్యమస్ఫూర్తికి ఊపిరి మీరే

- ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్,

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యమ స్ఫూర్తిగా ఊపిరిగా నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు ఇదే స్ఫూర్తితో ఎన్నికల్లో మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపు రాష్ట్ర సుభిక్ష పరిపాలనకూ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మరో మారు ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలు పార్టీని సంక్షేమ పథకాలను అభివృద్ధిని నమ్ముకోవాలని ఎన్నికలవేళ ప్రకటనలు చేసే మోసగాళ్లను నమ్మవద్దని ఆయన అన్నారు. మ్యానిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసి లబ్ధిదారులకు అందజేసిన ఏకైక పార్టీ భారతదేశంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ నాయకులు శంకర్,కిరణ్,సునీల్ కిరణ్ యాదవ్,నాని, మహిళ నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరానగర్ ఫిలింనగర్‌లో భారీగా పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | అక్టోబర్ 31 2023 | www.navatelangana.com

అడ్డగుట్టను 'సమస్యలగుట్ట'గా మార్చిన బీఆర్ఎస్

- నేటికీ మౌలిక సదుపాయాలు కరువు
- ప్రజాసమస్యలను గాలికొదిలేసిన బీఆర్ఎస్
- సికింద్రాబాద్ సీపీఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగుట్టను 'సమస్యలగుట్ట'గా మార్చిందని, ప్రజా సమస్యలను గాలి కొదిలేసిందని సికింద్రాబాద్ సీపీఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రామిక భవన్ సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరీ నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్ట పాలకవర్గాల నిర్లక్ష్యం మూలంగా స్థానికులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదని, ఎన్నో పోరాటాలతో ఏర్పడిన అడ్డగుట్ట నేటికీ కనీస మౌలిక సదుపాయాలు లేక ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అడ్డగుట్టలోని ఏ,బి,సి సెక్షన్లలో రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అనేకమార్లు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్ పట్టించుకోలేదని అటు వైపు కూడా చూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల ముందు మాత్రమే పాదయాత్రలు పర్యటనలు చేసి, ఉత్తుత్తి హామీలతో ప్రజలను ఓట్ల కోసం మభ్యపెడుతున్నారన్నారు. కానీ డివిజన్ అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా విచక్షణతో ఆలోచించి ఓటుతో బుద్ధి చెప్పాలని చిత్తుగా ఓడించేందుకు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సీపీఐ సహాయ కార్యదర్శి కొమరెల్లి బాబు, అడ్డగుట్ట డివిజన్ కార్యదర్శి పాకాల యాదగిరి, శంకర్, కాసిం, రామస్వామి, బాలరాజ్, సాయిలు, రాంచందర్, యాదగిరి, రాములు, ఎల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

ముగిసిన టీఎస్-సెట్

నవతెలంగాణ-ఓయూ

గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ టీఎస్-సెట్- 2023 సోమవారం సాయంత్రం ముగిసిందని సెట్ మెంబర్ సెకరేటరీ ప్రొ.సి. మురళీకృష్ణ ఒక ప్రకటనలో చెప్పారు. పరీక్షలలో మూడవ చివరి రోజు బాగా సాగినట్లు తొలి సెషన్లో మూడో రోజు 22 చోట్ల పరీక్షలు జరిగాయి, ఏడు సబ్జెక్టుల్లో నిర్వ హించిన పరీక్షలకు 78.4శాతం మంది విద్యార్థులు హాజం`య్యారు. మూడు సబ్జెక్టుల్లో నిర్వహించిన పరీక్షల కోసం 24 పరీక్షా కేంద్రాల్లో జరిగిన రెండో సెషన్ లో 78.1శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. టీఎస్ సెట్ పరీక్షకు దర ఖాస్తు చేసుకున్న 40,838 మంది అభ్యర్థుల్లో 31,866 మంది ఆన్‌లైన్ పరీక్షకు హాజరయ్యారయ్యారని, మొత్తం మూడు రోజులకు కలిపి మొత్తం 78.03శాతం, 29 సబ్జెక్టులను కవర్ చేసే 181 కేంద్రాలలో జరిగినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్న దేవేందర్

నవతెలంగాణ-కంటోన్మెంట్



కాంగ్రెస్ పార్టీని వీడనున్నట్లు కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీబీ దేవేందర్ సోమవారం మీడియాకు తెలిపారు. సోమవారం లక్ష్మీనగర్‌లోని తన పార్టీ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్లను మోసం చేసిం దని, ఏళ్ల తరబడి పార్టీని అంటిపెట్టుకున్న వారికి రేవంత్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత నాయకులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. అనంతరం పార్టీ అధిష్టానికి కూడా రాజీనామా లేఖ పంపుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అసలు సభ్యత్వం లేని వ్యక్తికి పార్టీ టికెట్ కేటాయించటం పట్ల కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని, చాలా రోజులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాం తా లు గల పార్టీ అని నమ్ముతూ వచ్చారన్నారు. మూకుమ్మడిగా తన అనుచరులు కూడా రాజీనామా చేయనున్నట్లు వివరించారు.

గుండెపోటు లక్షణాలపై అవగాహన లేక ప్రాణాలు కోల్పోతున్నారు

- డా.మొహమ్మద్ అథీకర్ రెహమాన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

గుండెపోటు లక్షణాలపై పలువురికి సరైన అవగాహన లేమితో ప్రాణాలు కోల్పోతున్నారని, గుండెపోటు వస్తే సరైన సమయంలో ఆస్పత్రికి తరలించి అనుభవజ్ఞుఐన వైద్యల చేత చికిత్స చేసి వారి ప్రాణాలను కాపాడడం సులువు అని డా.మొహమ్మద్ అథీకర్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం బంజారాహిల్స్ విరించి ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్, ఇంట్రవెన్షనల్ న్యూరాలజిస్టు స్ట్రోక్ స్పెషలిస్ట్ విరించి ఆస్పత్రి వైద్యులు డా.మొహమ్మద్‌అథీకర్ రెహమాన్, సీఈఓ డా.సాయి రవిశంకర్,కన్సల్టెంట్ ఇంట్రవెన్షనల్ కార్డియాలజిస్టు, వైస్‌చైర్మెన్,వేదుల సత్యనారాయణలు ముఖ్య అతిథి లుగా హాజరై మాట్లాడారు. స్ట్రోక్‌లక్షణాలపై కుటుంబ స భ్యులందరితో పాటూ ప్రజలలోను అవగాహన ఉన్న పుడేస్ట్రోక్ వచ్చినపేషెంట్ ను వెంటనే గుర్తించి, 60 నిమిషములలోగా ఆస్పత్రికు తర లించి నిపుణులైన వైద్యుల ద్వారా చికిత్స అం దించి ప్రాణాలు కాపాడగలుగుతామన్నారు. తమ చుట్టూ ఉన్న వారిలో ఎవరికైనా ముఖం, చేయి లేదా కాలులో తిమ్మిరెక్కడం, రెండు కళ్లు లేదా ఒక కంటితో చూడడానికి ఇబ్బందులు, మాటాడడంలో ఇబ్బంది లేదా గందరగోళం, శరీరం బాలెన్స్ కోల్పోవడం లేదా కళ్లు తిరగడం లాంటి లక్షణాలు కనపడితే అవి స్ట్రోక్ లక్ష ణాలుగా గుర్తించాలని సూచించారు. ఇలాంటి లక్షణాలు తమ చుట్టూ ఉన్న వారిలో కనపడితే వెంటనే ఆస్పత్రికు తరలించి అతని ప్రాణాలు కాపాడడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం, మంచి పౌష్టికాహారం, నిరంతర వ్యాయామం తో పాటూ ధూమపానం లేదా ఆల్కహాల్ వంటి లాంటికి దూరంగా ఉండడం వంటి పలు చర్య ల ద్వారా 90 శాతం స్ట్రోక్‌లను నివారిం చవ చ్చుని తెలిపారు. ఛీఫ్ డైటీషియన్,అపర్ణ, మా ట్లా డుతూ ఎర్రటి మాంసం కన్నా వెజిటేరియన్ ఆహారాన్ని తీసుకోవడం ద్వారా స్ట్రోక్‌లను నివారించవచ్చుని తెలిపారు. మనం మంచి ఆహారం తీసుకొనే శరీరంలోని పలు రుగ్మ తలను రాకుండా నివారించవచ్చుని తెలిపా రు.ఈ కార్యక్రమాలలో పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆదం సంతోష్‌తోనే సికింద్రాబాద్ అభివృద్ధి

పార్టీకి విధేయుడు, కార్మిక పక్షపాతి

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం స్రుజన కుమార్

నవతెలంగాణ-ఓయూ



గత కొన్ని సంవత్సరాలుగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యేలు స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేకపోయారని వారికి చిత్తశుద్ధి లేదని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం.సృజన్ కుమార్ అన్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత జాతీయ స్థాయి పార్టీ కాంగ్రెస్ నుండి స్థానికుడైన సంతో ష్‌కు సీటు రావడం హర్షణీయమని, కొన్ని సంవత్సరాలుగా రైల్వే ఉద్యోగుల, కార్మికుల హక్కుల కోసం వివిధ రూపాల్లో పోరాడిన నేత అని, అయిన కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉన్నారని అందుకే పార్టీ పెద్దలు ఎమ్మెల్యే సీటు ఇచ్చారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో స్థానికుడు, కార్మిక నేత అయిన సంతో ష్‌ను స్థానికులు ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు,యువత ఓటర్లు ఆలోచించి సంతోష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

డబ్బు చుట్టూ ఎన్నికలు తిరిగుతున్న వేళ..!



- ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపక సభ్యులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశంలో ఎన్నికలు డబ్బు చుట్టే తిరుగుతున్నాయని, ప్రజలు అమ్ముడుపోతున్నంత కాలం నాయ కులు కొంటూనే ఉంటారని ప్రజా స్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపక సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీల ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు తమ వేదిక ముందుకు వచ్చిందన్నారు. ముందు ప్రజల్లో మార్పు రావాలని, అప్పుడే నేతలు మారతారని దీని కోసం మా వంతుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రలోభాలు, మ్యానిఫెస్టోల అమలు, అభ్యర్థుల నేరచరిత్రకు సంబంధించిన విష యాలను ప్రజలకు తెలియజేసే దిశలో తమ వేదిక పనిచేస్తుందని, సోషల్ మీడియా ఫోరం బాధ్యులు కరుణాకర్ రెడ్డి దేశాయ్ అన్నారు. పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను అతిక్రమిం చడంపై ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేస్తూ, ప్రచారంపైనా నిఘా పెట్టాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరావు అభిప్రాయపడ్డారు. ఓటును నోటుకు, మద్యానికి తాకట్టు పెట్టొంద్దంటూ, భూకబ్జాకోరులు, అక్రమార్కులు, అవినీతిప రులకు ఓటెయ్యోద్దని జాతీయ ఓబిసీ సంఘ అధ్యక్షులు కె.కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఐదేండ్లకు ఒకసారి వచ్చే ఆయు ధం ఓటు, దానిని సక్రమంగా వినియోగిం చుకుని, సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, పౌర సమాజంలో ఎటుచూసినా అవినీతి, అక్రమాలు విజృంభి స్తున్నట్లు, వాటిని తక్షణం అరికట్టాలని సీని యర్ పాత్రికేయులు పాశం యాదగిరి స్పష్టం చేశారు. అన్వర్ పటేల్, ఆనంద రావు, బి.హరినాథ్, సఇహఎచ్. వెంకటేశ్వర్లు, రవికుమార్, పురు షోత్తం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.విజయరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

పరిశోధన కోసం ఇటలీకి వెళ్లి వచ్చిన మహేందర్

నవతెలంగాణ-ఓయూ



సౌరభౌతికశాస్త్రంలో ఉమ్మడి పరిశోధన కోసం ఇటలీకి వెళ్లే అవకాశాన్ని ఉస్మానియా విశ్వ విద్యా లయంలో ఖగోళశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్.మహేందర్ అ రూరి దక్కించుకు న్నాడు. డాక్టర్ అరూరి మహేందర్ ఉస్మానియా యూనివర్సిటీ అస్ట్రా నమీ విభాగంలో అధ్యాప కుడిగా పని చేస్తు న్నారు. అయిన సోలార్ ఫిజిక్స్ లో పలు సంస్థలకు ఆయన అనేక పరిశోధన పత్రాలు సమ ర్పించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కోస్పార్ కెపాసిటీ బిల్డింగ్ ఫెలోషిప్ ప్రోగ్రాంకు ఆయన ఎంపికయ్యారు. ఇటీవలే ఇటలీ రాజధాని రోమ్ లోని ఇనిస్టిట్యూట్ ఫర్ స్పేస్ ఆస్ట్రోఫిజిక్స్ అం డ్ ప్లానెటాలజీలో ఉమ్మడి పరిశోధనలు డా.రాఫెల్లా డి'అమిసిస్ (ఇనిస్టిట్యూట్ ఫర్ స్పేస్ ఆస్ట్రోఫిజిక్స్ అండ్ ప్లానెటాలజీ, రోమ్, ఇటలీ), డా. డెనిస్ పెరోన్ (ఇటాలియన్ స్పేస్ ఏజెన్సీ) టెస్ఫే యామెనే టెస్ఫు (ఇథియోపియా స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్) తో సౌర తుపాను మరియూ దాని ప్రభావం భూ మి వాతావరణంలో ఎలా వుంటాయి అనే అం శంపై ఉమ్మడి పరిశోధనలు ప్రారంభిం చారు. తనకు ఈ అవకాశం రావడానికి సహక రించిన యూనివ ర్సిటీ యాజమాన్యానికి, ఉమ్మడి పరి శోధనకు అంగీకరించిన డాక్టర్ రాఫెల్లా డి'అమిసిస్ ఇస్రోకు కృతజ్ఞతలు తెలిపారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి ఆదరించండి : మర్రి రాజశేఖర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, రానున్న ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహ స్వామి, రామాంజనేయ నగర్, హిల్ టాప్ కాలనీ తదితర ప్రాంతాల లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ జి.సూర్యనారాయణ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మర్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు భరోసా బీఆర్ఎస్



- కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ భరోసాగా ఉంటుందని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్, సౌభాగ్య నగర్, ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో కార్యక్రమంలో భాగంగా ఆయనతో పాటు డివిజన్ ఇన్‌చార్జి అజేష్ నాయర్, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను గడపగడపకు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ. వివేకానందను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపొందించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ. వివేకానంద్ సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకం, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, పెన్షన్లు, వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల చేరికలతో దూసుకుపోతున్న కారు

- ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతుండడంతో, మతతత్వ రాజకీయాలను చేస్తూ విద్వేషాలని రెచ్చగొట్టే కమలం పార్టీ నుంచి నాయకులు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌లో చేరుతుండడంతో కుత్బుల్లాపూర్‌లో కమలం ఒకపక్క వాడిపోతుండగా, మరో పక్క ముఖ్య నాయకుల చేరికలతో కారు జోరు పెరిగిందని కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం ప్రగతి భవన్‌లోని మంత్రి కేటీఆర్ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎం.ఎస్. వాసు, కాంగ్రెస్ పార్టీ 130- డివిజన్ మాజీ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ , బీజేపీ మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, ఆదర్శనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.వి.ఎన్ చారి , కుత్బుల్లాపూర్ సోషల్ మీడియా అసెంబ్లీ కో- కన్వీనర్ ఎస్.కె. అనోక్ , బీజేపీ 130 – డివిజన్ ఉపాధ్యక్షులు ఆడబళ్ల వెంకట రత్నం, ఎమ్.ఎస్. వాసు యువసేన అధ్యక్షులు పిప్పాల మారుతి నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర చారి మొదలైన వారు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో, ప్రభుత్వ విప్



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద మాట్లాడుతూ బీజేపీ వంటి మతతత్వ పార్టీలకు కుత్బుల్లా పూర్ నియోజకవర్గంలో భవిష్యత్తు లేదన్నారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అభివృద్ధిలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరికి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానం ఉంటుంద న్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు.

ప్రజలకు మంచి చేసిన వారికి ఓటు వేయండి



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు భారీ మెజారిటీతో గెలవాలని మూసాపేట్ డివిజన్ పాండురంగ నగర్ లోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాండురంగ నగర్ వీకర్ సెక్షన్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గతంలో పాండురంగ నగర్ వీకర్ సెక్షన్‌లో వర్షాకాలం వచ్చిందంటే ముంపు సమస్యతో బాధపడేవారని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఆ సమస్య లేకుండా చేసామని తెలిపారు. ప్రజలకు ఎవరు మంచి చేశారో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రజా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని దానికి కారణం కేసీఆర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి. హెచ్ సత్యనారా యణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాని, ఉదయ్, రవీందర్, లత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే ధ్యేయం కావాలి



- మర్రి మమతా రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయం కావాలని ఆ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆమె నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మర్రి రాజశేఖర్ రెడ్డి తన తల్లి పేరిట అరుంధ తి ఆసుపత్రి ఏర్పాటు చేసి వేలాది మందికి ఉచిత వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ సారి రాజశేఖర్ రెడ్డిని మీరందరూ గెలిపిస్తే మరిన్ని సేవలు చేస్తారన్నారు. ఈ ఎన్నికల్లో మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ అందరికి అందుతున్నాయని, ఖచ్చితంగా తామంతా కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్, వంగ వెంకట రెడ్డి, కాలనీ వాసులు మూర్తి, స్యామేల్, ఒరుగంటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావును ముచ్చటగా మూడవ సారి గెలిపించుకోవాలి...



- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ముచ్చటగా మూడవ సారి గెలిపించాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ బాలాజీనగర్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ ఆంజనేయనగర్, హబీబ్ నగర్‌లలో ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను, గత తొమ్మిదిన్నరేండ్లుగా చేసిన అభివృద్ధి పనులను, ప్రజలకు వివరించి వారికి అవగా హన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కాలనీలు, బస్తీలు అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కాలని అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని సోమవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన ప్రాంతంలోని ఎస్ఎంఆర్ వినయ్ క్యాపిటల్ బిల్డింగ్‌లో ప్రారంభోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు వందలాది మంది పాల్గొని కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని అందరితో పంచుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సమస్యను తీర్చి ప్రజలకు సేవ చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిజమైన బంగారు తెలంగాణ ఏ విధంగా ఉంటుందో తెలంగాణ ప్రజలకు చేసి చూపిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గతంలో 13 కిలోమీటర్ల ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కట్టించి ట్రాఫిక్ సమస్యను తగ్గించిందని గుర్తు చేశారు. కూకట్‌పల్లి



నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా వైద్యం, విద్య, ఉపాధి ఈ మూడు రంగాలలో ముందుటానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిన పెండ్లి సతీష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ "ప్రజా ఆశీర్వాద సభ" సూరారం భీమా గార్డెన్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. వారి సమక్షంలో పెండ్లి సతీష్ రెడ్డి తన మిత్ర బృందంతో కలిసి బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. అందుకే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి నాయకులు, యువత వచ్చి పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్తామన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



- సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, డీసీపీ శబరీష్, రిటర్నింగ్ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్తో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరకు నగదు, బంగారం తదితరాలు 165 ఫిర్యాదులు రాగా 113 డిస్పోజల్ చేసినట్టు తెలిపారు. 6 ఎఫ్ఐఆర్ చేయగా ఆధారాలు లేని 46 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

ఢిల్లీ పార్టీలు జాతరలో దుకాణాల వంటివి

- ఎన్నికలయ్యాక దుకాణాలు సర్దేస్తాయి
- మనం లోకల్.. ఇక్కడే ఉంటాం...
- ప్రజల సాధక బాధకాలు తీర్చాల్సింది మనమే
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

సోమవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేండ్ల కాలంలో అనేక నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పనలో కొంపల్లి మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష ఢిల్లీ పార్టీలు జాతరలో పెట్టిన దుకాణాల లాగా వచ్చి, ఎన్నికలు అయిపోయాక తట్టా బుట్టా సదురుకొని వెళ్తారని, కానీ మనం లోకల్... ప్రజల సాధక బాధకాలను తీర్చాల్సింది మనమేనన్నారు. ప్రతిపక్షాల నుంచి ప్రజలను అప్రమత్తత చేస్తూ మరో మారు బీఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మెన్ గంగయ్య నాయక్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు బుర్జుబావి హనుమంతరావు, శెనిగల దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు, మహిళా నాయకురాలు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'నిమ్స్ పల్స్' త్రైమాసిక పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ లర్నింగ్ సెంటర్‌లో నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప 'నిమ్స్ పల్స్' అనే త్రైమాసిక పత్రిక ఆవిష్కరించారు. నిమ్స్‌లో జరుగుతున్న పరిశోధనలు, కాన్ఫరెన్సులు, సీఎంఈలు, పబ్లికేషన్స్, అభివృద్ధి కార్యక్రమాలు, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో రోగులకు అందిస్తున్న అధునాతన సేవలపై సమాచారాన్ని పొందుపర్చనున్నారు. 54 పేజీలతో కూడిన మొదటి కాపీని విడుదల చేశారు. ఎడిటర్ ఇన్ చీఫ్‌గా డైరెక్టర్ బీరప్ప, ఎడిటర్లుగా డీన్ లీజ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, డాక్టర్ స్వర్ణలతతో పాటు ఇంకా 20 మంది ఎడిటర్లు, అసిస్టెంట్ ఎడిటర్లుగా ఐదు మంది వ్యవహరించనున్నారు. మీడియా రిలేషన్ ఆఫీసర్‌గా సత్యగౌడ్ వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ లీజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, ప్రొఫెసర్ స్వర్ణలత, ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ శాంతివీర్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పద్మజ, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. నవతెలంగాణ-దుండిగల్



గడప గడపకు ఎన్నికల ప్రచారం



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నేతృత్వంలో సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్, సాయి నగర్‌లో ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సందర్భంగా గత తొమ్మిదిన్నరేండ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే రానున్న ఎన్నికల అనంతరం ప్రజలకు ఏం చేయబోతున్నామో తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు తీరుతాయి : కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ పోచమ్మ దేవాలయంలో పూజలు చేసి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుకు మద్దతుగా మైనంపల్లి వాణి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, సత్యమూర్తి, సత్యనారా యణ, శ్యామ్, రోజ, నహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి



- అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ఆమె వివరించారు. పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం పని తీరు చూసి మల్కాజిగిరిలో ఈసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. పార్టీ ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపుకు మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. డివిజన్ పరిధిలోని భారతి నగర్, రామ్ నగర్ కాలనీ, ఆల్వాల్‌లోని మారుతీనగర్ తదితర కాలనీలలో ప్రజల వద్దకు పోయి కారు గుర్తుకే ఓటు వేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, రాజు, రాజేందర్ సుభాష్, రామ కృష్ణ మాధవి, నిర్మలతో పాటు పెద్ద ఎత్తున కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | అక్టోబర్ 31 . 2023 | www.navatelangana.com

కారు గుర్తుకు ఓటేద్దాం.. కాంగ్రెస్‌ను తరిమికొడుద్దాం

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి మారో మారు కారు గుర్తుకు ఓటేయాలని, ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. మంత్రి మల్లారెడ్డి ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు తెచ్చారని ఓటర్లకు వివరించారు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మాటలు చెప్పడం తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీహెచ్.సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లకు ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్లు స్వీకరించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభకు నామినేషన్ల ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్న తరుణంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గ రిటర్నింగ్ కార్యాలయాల వద్ద నామినేషన్లకు ఏర్పాట్లు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్‌అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఆర్వోలు, ఈ ఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ వంటి అంశాలు కీలకమైనవి అని వాటిపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి ఎవరెవరు ఏ పనులు నిర్వహించాలనేది ముందే నిర్ణయించుకుని ప్రణాళికతో పనులు పూర్తి చేయాలన్నారు. కంప్యూటర్స్, స్కానర్, ఫాక్స్, ఓటరు జాబితా, సీసీ టీవీ, వీడియోగ్రాఫర్, వాల్ క్లాక్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మైక్ తప్పనిసరిగా ఉండాలని, అకౌంట్ రిజిస్టర్స్, ఎంసీసీ గైడ్‌లైన్స్, స్పీడ్ ఎక్కువగా ఉన్న ఇంటర్నెట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు నుంచి చివరి రోజు వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు దారిని, మూసేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ వేసే వ్యక్తితోపాటు మరో నలుగురికి మాత్రమే అనుమతించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉదయం 11 గంటల కంటే ముందు మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లను స్వీకరించరాదని ఆదేశించారు. నామినేషన్ల స్క్రూట్నీ ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారనే సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. 3గంటలలోపు వచ్చిన వచ్చిన వారికి రిటర్నింగ్ అధికారి సంతకం చేసిన స్లిప్స్ అందించాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ తేదీ, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థికి రూ.5వేలు, మిగతా వారికి రూ.10వేల ధరావత్తు చెల్లించాలని తెలిపారు. జిల్లాలోని ఆర్వో కార్యాలయాల్లో వ్యయ పరిశీలన, సీ-విజిల్, కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్వోలు, ఈ ఆర్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర సేవల పరిధిలోని విభాగాలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ విభాగాలకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. 13 శాఖల్లో పని చేసే వారు బ్యాలెట్ ఓట్లు వేసేందుకు అవకాశం ఉందన్నారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, భారతీయ రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆలిండియా రేడియో, విద్యుత్ శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, రాష్ట్ర రవాణా సంస్థ, ఆహారం, పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, పోల్ డే కవరేజ్ కోసం ఈసీఐ (ఈసీఐ) ద్వారా అధికారం పొందిన మీడియా వ్యక్తులు, అగ్నిమాపక సేవలు తదితర విభాగాల్లో విధుల్లో ఉన్నవారు ఓటు హక్కును వినియోగించుకోలేని వారు మాత్రమే దరఖాస్తులను ఫారం -12 (డీ)లో తమ పూర్తి వివరాలతో సంబంధిత రిటర్నింగ్ అధికారులకు నవంబర్ 7వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలను రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పోర్టల్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం రిటర్నింగ్ అధికారులు అబ్సెంటీ లిస్టులను తయారు చేస్తారని, దరఖాస్తులోని వివరాలను ఎలక్ట్రోరల్ రోల్‌లోని వివరాలతో సరిపోల్చిన అనంతరం అర్హత గల ఓటర్ల లిస్టులను తయారు చేసి వారికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలను అందజేస్తారని తెలిపారు. అనంతరం వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) లలో ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఓటింగ్ కేంద్రాలు, సమయ వివరాలు దరఖాస్తుల్లోని మొబైల్ నెంబర్లకు, బూత్ లెవెల్ అధికారుల ద్వారా తెలియజేస్తారని చెప్పారు. ఈ సదుపాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారు పోలింగ్ బూత్‌లలో ఓటు అవకాశం ఉండదని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పోలింగ్ తేదీకి ముందు మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక నోడల్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారితో పాటు గెజిటెడ్ అధికారిని నియమిస్తున్నట్టు తెలిపారు.

'ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'



నవతెలంగాణ-మేడ్చల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్‌లో మేడ్చల్ మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని 17గ్రామ పంచాయతీల నుంచి 34బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో మల్లారెడ్డి బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. గెలుపునకు గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తన సొంత నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రయినేజీ పనులు, ఆలయాల అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. వచ్చే ఐదేండ్లలో మేడ్చల్‌ను మరో హైటెక్ సిటీగా మారుస్తానన్నారు. మేడ్చల్ చుట్టూ 150 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నందా రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ దయాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్, జెడ్పీటీసీ శైలజ, ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీటీతో గెలిపిస్తాం



- మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నానాగేశ్వరావు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నానాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముస్తాక్, బాబు యాదవ్, మధుసూదన్‌రెడ్డిలు గెలుపే లక్ష్యంగా రామంతాపూర్ డివిజన్‌లో ఓల్డ్ రామంతాపూర్, రామ్‌శంకర్ నగర్, మధురానగర్, అరవింద్‌నగర్, కామాక్షిపురంలో ఇంటింటికీ తిరిగి కరపత్రం పంపిణీ చేశారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ తొమ్మిది ఏండ్లుగా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి తీర్చిదిద్దారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

మేడ్చల్ నుంచి కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థిగా గువ్వ రవి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కూకట్ పల్లి, మల్కాజ్‌గిరి, ఉప్పల్ నియోజకవర్గాలలో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన హామీ మేరకు వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టి రాత్రి అనక పగలు అనకా పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకుండా రాష్ట్ర నాయకత్వం అవమానించిందన్నారు. కష్టపడ్డ నాయకులను పార్టీ హై కమాండ్ గుర్తించకుండా పొమ్మనలేక పొగ పెడుతోందని ఆరోపించారు. రూ.50వేలు చెల్లించి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకుంటే కనీసం పరిగణలోకి కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానం చేపట్టిన సర్వేలను పక్కన పెట్టి ఇష్టానుసారంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్ బ్యాంకు ఉన్న ముదిరాజ్ కులానికి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని వెల్లడించారు.

మేడ్చల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పల్లపు స్వామితో పాటు నర్సింహ తదితరులు సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ , ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | అక్టోబర్ 31 . 2023 | www.navatelangana.com

మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు మల్లాపూర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలిపారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్, బాబానగర్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

"శాస్త్ర విజ్ఞానం-స్వావలంబన"అంశంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

భారత విజ్ఞాన శాస్త్ర పితామహుడు డాక్టర్ హోమీ జే బాబా జయంతి, పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో "శాస్త్ర విజ్ఞానం-స్వావలంబన"అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ డాక్టర్ హోమీ జేబాబా చిత్రపటానికి ప్రముఖ విద్యావేత్త జయప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్‌రావు చిత్రపటానికి ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం శ్రీ నాగయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జయప్రకాష్ మాట్లాడుతూ.. పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్‌రావు దేశ స్వావలంబనకు శాస్త్ర విజ్ఞానాన్ని అనుసంధానం చేసి ముందుకు నడిపించవచ్చునని నిరూపించారని పేర్కొన్నారు. ఏఎస్‌రావు గురువు హోమీ జేబాబా అణుశాస్త్ర పితామహుడుగా దేశానికి ఎంతో ప్రతిష్ట తెచ్చారని చెప్పారు. నాగయ్య మాట్లాడుతూ.. హోమీ జే బాబా ఉన్నత పార్సి కుటుంబంలో జన్మించి భౌతిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేశారని చెప్పారు. ఎన్ఎఫ్సీ రిటైర్డ్ ఇంజనీర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ హోమీ జే బాబా కాస్మిక్ కిరణాలపై పరిశోధనలు చేసి విజయం సాధించారని పేర్కొన్నారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ దేశ స్వాబలంబనకు ఇరువురు ప్రముఖ శాస్త్రవేత్తలు గొప్పగా కృషి చేశారని తెలిపారు. కర్రె మల్లేశం మాట్లాడుతూ సమాజ పురభివృద్ధికి విద్య ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. శాస్త్రీయ విద్య అందరికీ అందించడం ద్వారా దేశ స్వావలంబనకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రసాద్ బాబు, చారి,నర్సింగరావు, జయప్రకాష్, నాగయ్య, శ్రీమన్నారాయణ, రాజమల్లు, రుక్కయ్య, గగన్, శారద, వెంకటేశ్వరరావు, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

బండారిని గెలిపించాలని గడప గడపకూ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుతుందన్నారు.

బీఎస్పీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుంకర నరేష్



నవతెలంగాణ కాప్రా

బీఎస్పీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకర నరేష్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సుంకర నరేష్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. వెన్నెల ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. బీఎస్పీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. నరేష్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయించడంతో ఉప్పల్ నియోజకవర్గ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

హస్తం హవాతో బీఆర్ఎస్ అస్తవ్యస్థమే

- మాయల ఫకీరు మల్లారెడ్డి మాటలను ప్రజలు గమనిస్తున్నారు
- జోకర్ మాటలతో జబర్దస్త్ స్కిట్టులు చేసుకో
- మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్
- బీఆర్ఎస్, బీజేపీకి చెందిన 300 మంది కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-జవహర్‌నగర్

హస్తం హవాతో బీఆర్ఎస్ పార్టీ అస్తవ్యస్తమే అవుతుందని, కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంద ని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ అన్నారు. మంత్రి మల్లారెడ్డి మతిభ్రమించి మాట్లా డుతున్నాడని విమర్శించారు. మేడ్చల్లో ఇకపై మల్లారెడ్డి ఆటలు సాగవని, ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సోమవారం జవహర్‌నగర్, అరుంధతీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్యాధన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. మాయల ఫకీరు మల్లారెడ్డి మాయమాటలతోనే పబ్బం గడిపాడని, మేడ్చల్ ప్రజలు బీఆర్ఎస్‌ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మల్లారెడ్డి కాలేజీల చుట్టూ పెద్ద పెద్ద రోడ్లు వేసుకున్నాడే తప్పా.. జవహర్ నగర్‌కు చేసిందేమీ లేదని మండిపడ్డారు. పేదల భూములు గుంజుకుని పెద్దగా అయ్యాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను తెలంగాణలో అమలు చేస్తామని తెలిపారు.

జవహరనగర్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు మల్లారెడ్డిపై గుర్రుగా ఉన్నార ని, ఏ ఒక్కరికీ మేలు చేసిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ జెండాను మేడ్చల్ గడ్డపై ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిహారికగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదానంద్, రాజుయాదవ్, వినయ్ కుమార్, అశోక్, శ్రీనివాస్, రేసులక్ష్మి, సరిత ఉన్నారు.

ఓటమి భయంతోనే ప్రలోభాలు

- అభివృద్ధి చేస్తే ప్రలోభాలు ఎందుకు
- మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలతా భద్రునాయక్

నవతెలంగాణ-బోడుప్పల్



మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డి ఓటమి భయంతోనే ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పీర్జాదీగూడ అధ్యక్షురాలు శ్రీలతాభద్రునాయక్ అన్నా రు. సోమవారం పీర్జాదీగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పీర్జాదీగూడ, బోడుప్పల్ కార్పొరేషన్ల పరిది.లో ఈ ఐదేండ్లలో మల్లారెడ్డి చేసిన అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. కేవలం ఆస్తులు సంపాదించుకున్న మల్లారెడ్డి నేడు ఓటమి భయంతోనే జంకుతున్నాడని విమర్శించారు. మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా ఓటర్లను ప్రలోభా లకు గురి చేస్తున్నారని వాపోయారు. నిజంగా అభివృద్ధి చేస్తే ఓటర్లను ప్రలోభాలకు గురి చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆదివా రం రాత్రి బుద్ధనగర్‌లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్‌రెడ్డి, మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి లు ఇష్టానుసారంగా ఓటర్లకు దవాత్‌లు ఏర్పాటు చేయడం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనన్నారు. ఈ సంఘట నపై మల్లారెడ్డి కోడలుపై చర్యలు తీసుకోకుండా పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని ఆరోపించారు. వారిపై పోలీసులు కేసులు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు.

కాప్రా సర్కిల్ ఆఫీస్‌లో ఆర్పీల సమావేశం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆర్పీల సమావేశానికి డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి హాజరయ్యారు. ఆర్పీలకు ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని తెలిపారు. ప్రతీ ఓటరు ఓటు వేసేలా సూచనలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బి.శ్రీనివాస్, పీవో యాదయ్య సూపరింటెండెంట్ నాగార్జున ఉన్నారు.

నాగారం కురుమ సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కీసర

నాగారం గ్రామం కురుమ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జనే యాదగిరి, ఉపాధ్యక్షుడిగా చిన్నంపాడు, పోతరాజు రవి, ప్రధాన కార్యదర్శిగా నోముల నాగరాజు, సహాయ కార్యదర్శిగా కౌడే వీరస్వామి, సహాయ కార్యదర్శిగా జల్లి ఉమేష్, కోశాధికారిగా జోగు రాములు, చీర నవీన్, గౌరవ సలహాదారులుగా గణేష్, చిన్నం భాస్కర్, అంజయ్య, సలహాదారులుగా మహేశ్వర్, నాగార్జున, నంద నరేష్, కార్యవర్గ సభ్యులుగా బుగ్గ నరేష్, సంపత్, బర్మా రాజు, నర్సయ్య, మజ్జిగ కృష్ణ, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా కాలనీ సమాఖ్య జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-కాప్రా

కాప్రా కాలనీ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి, సంజీవరెడ్డి, తుమ్మల మధుకర్‌రెడ్డి, షేషాయం రామాచార్యులు ఆధ్వర్యంలో కాప్రా కాలనీల సమాఖ్య జనరల్ బాడీ సమావేశాన్ని ఆదిత్య నగర్ కాలనీ పార్కులో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండారిలక్ష్మారెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, కొత్త రామారావు హాజరయ్యారు. బండారి లక్ష్మారెడ్డికి కాప్రా సర్కిల్‌లో ప్రతిపాదించిన 67 కాలనీలకు చెందిన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పలు అభివృద్ధి కార్యక్రమాల మెమోరాండం కాఫీనీ అందజేశారు. దానిని వారు ఆమోదించారు. ఉద్యానవనం, కాప్రా చెరువు సుందరీకరణ. సాకేత్ కాలనీ సమీపంలో బయో డెవర్సిటీ పార్క్, 100 పడకల సామర్థ్యం కలిగిన ప్రభుత్వ ఆసుపత్రి, స్విమ్మింగ్ పూల్‌తో సహా పూర్తి స్థాయి సౌకర్యాలతో స్పోర్ట్స్ స్టేడియం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు వరకు మెట్రో విస్తరణ, దమ్మాయిగూడ నుండి డంప్ యార్డ్ ఆధునీకరణ, శ్మశానవాటిక అభివృద్ధి, అరుల్ కాలనీ పార్కు సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల్ శ్రీనివాస గుప్త
- ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-నాగోల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి ఎంతో దోహదపడతాయని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ శ్రీనివాస గుప్త అన్నారు. హైదరాబాద్ లోని నాగోల్‌లో ఆర్ శ్రీ మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మెన్ డబుల్స్ అండ్ ఉమెన్ డబుల్స్ విజేత లకు బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాలొని, వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉమెన్ విన్నర్ లో: కోమల్, అండ్ మౌనిక. రన్నర్ లో :అనూష ఉన్నారు. మెన్స్ 40 ప్లస్ విన్నర్స్ లో గణేష్ అండ్ కుద్దుస్,రన్నర్స్ లో రమేష్, మహిపాల్ , మెన్స్ బీలో 40 విన్నర్స్ భవిదవ్ అండ్ జీతు, రన్నర్స్ అభిషేక్ అండ్ ఫణి నిలిచారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడలు క్రీడాకారులకు ఆనందం, ఆరోగ్యంతో పాటు అందరికి స్ఫూర్తి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి ఆరోగ్యవంతమైన సమా జమే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ఆర్ శ్రీ అంకిత భావంతో పనిచేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినం దనీయమని అన్నారు. క్రీడాకారులుగా మీరు సాధించిన ప్రతీ విజయం ఇతరులకు ఆదర్శం కావాలని,

అదేవిధంగా వారిని ప్రోత్సాహించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన భాధ్యతలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతంగా జీవించాలంటే అనవసరమైన విషయాలు వదిలేసి మంచి అలవాట్లు, సమయపాలన, తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతున్నదని అన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా పని చేస్తూ క్రీడలకు, క్రీడా రంగానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వం లో ప్రతీ జిల్లాకు ఒక స్టేడియం కట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించి,దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ కు మంచి పేరు తేవాలని కోరారు. తనకు కూడా క్రీడలు అంటే ఇష్టమని , క్రీడలకు, క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సీ-విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తతంగా తీసుకెళ్లాలని సూచించారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు ప్రతి అంశం భద్రపంచాలని తెలిపారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్స్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, రూ.10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటీ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని, సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఈఆర్వోలు, ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
M.V. OP.NO.18 OF. 2023

Between
Dodda Ramana Reddy ......Petitioner
AND
N. Sreedhar and others ....Respondents

To,
N. Sreedhar, S/o. N. Danaiah, aged about 43 years, Occ: Driver, R/o. Vijayapuri Colony, Uppal, Ranga Reddy District. (R1)

The above case is posted for your appearance on 14-11-2023 You are hereby directed to appear before this hon'ble court on the said date at 10.30 am either in person are advocate. The matter will be decided in your absence.

K. RAJESHWARREDDY,
ADVOCATE,
PLOT NO.87,
VINAYAKNAGAR COLONY,
MANIKONDA , R.R. DIST-89,

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయుచున్నది ఏమనగా, నా క్లయింట్ **శ్రీమతి సోమవంశి ప్రభావతి** భర్త ఎస్. గోపాల్ రావు అనువారు, దిగువ పేర్కొన్న ఆస్తి యొక్క షెడ్యూలు యొక్క టి.వి.సీతా రామయ్య తండ్రి కీ॥శే॥ సీతారామస్వామి పేరున అతని జి.పి.ఎ హోల్డర్ (పత్రం నం.5/బికెజివి/1998) శ్యామల చంద్రా రెడ్డి తండ్రి ఎస్. రాజి రెడ్డిచే ప్రతినిధియైన శ్యామల లింగారెడ్డి తండ్రి మల్లా రెడ్డిచేత ఎస్ఆర్‌ఓ వల్లభ్‌నగర్ వద్ద రిజిస్టర్డు అయిన ఒరిజినల్ రిజిస్టర్డు సేల్ డీడ్ (లింకు) పత్రం నం. **2987/1999**, తేది: 08.11.1999 పోగొట్టుకొన్నారని తెలియజేస్తున్నారు. ఒకవేళ పై పత్రంను ఎవరైనా కనుగొన్న విషయంలో దానిని దిగువ పేర్కొన్న ఆఫీసుకు అప్పగించగలరు/తెలియజేయగలరు. నా క్లయింట్ తదుపరి పేర్కొనుట ఏమంటే, షెడ్యూలులో పేర్కొనబడిన ఆస్తిని తాకట్టు పెట్టుట ద్వారా ఋణం పొందగోరుచున్నారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి సదరు లావాదేవీల పై ఏవేని క్లయిం/ఆసక్తి/వివాదం కలిగియున్న, దానిని ఈ ప్రచురణ తేది నుండి 7(ఏడు) రోజుల్లోగా క్రింది సంతకందారుకు సమాచారం ఇవ్వవచ్చును, విఫలం చెందిన ఏదైతే, తదుపరి క్లయింలు/అభ్యంతరాలను పరిగణించరు మరియు నా క్లయింట్ దాని కొరకు ముందుకు సాగుతారు.

ఆస్తి యొక్క షెడ్యూలు

కౌకూర్ గ్రామం, జిహెచ్ఎంసి పరిధి, అల్వాల్ సర్కిల్, మల్కాజిగిరి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల 120చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నం.35/పార్ట్ లో ప్లాట్ నం.45పార్ట్ & 46 పై ఇంటి నం.4-2-208 మొత్తం మరియు సరిహద్దులు:
ఉత్తరం : 30-0' వెడల్పు రోడ్డు.
దక్షిణం : ప్లాటు నం.45 పార్టు.
తూర్పు : 20-0" వెడల్పు రోడ్డు.
పడమర :సర్వే నం.35 పార్టులో పొరుగువారి ల్యాండు

ఎ.ఎల్.కె. కుమార్, అడ్వకేట్
ఇ.నం.34-14, రోడ్ నం.2,
వివేకనందాపురం,
సైనిక్‌పురి పోస్టు, హైదరాబాద్-500 094.
ఫోన్: 07013836135

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM I ADDL. JUDICIAL MAGISTRATE. AT: SANGA REDDY.
O.S. No. 1717 of 2022

Between:
K. Haritha. .....Plaintiff
And
P.Shoban Babu and others. .....Defendants

To.
M/s. Anjali Housing Private Limited. (Defendant No:4)
207,KuberaTowers, Narayanaguda Hyderabad, T.S. 500029.

Whereas you are arrayed as Defendant No.4 and you are hereby instructed to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accomplined by some person able to answer all such questions on the **02-11-2023** at 10-30 O' clock.

K.M.M.A. SRIKANTH CHARY
ADVOCATE & ASSOCIATES
#2-2-880, Amberpet,
Hyderabad-13. @9849725007
ID:srikanthchary.vakil@gmail.com

PUBLIC NOTICE

IN REGARD TO LOSS OF ORIGINAL TITLE DEED DOCUMENT

I Sri.M.Anil Kumar S/o M.Ramaiah, Branch Manager of Union Bank Of India, East Marredpally Branch situated at # 10-3-60, Block No: 3 / GOIE campus, Entrenchment Road, East Marredpally, Secunderabad, Hyderabad 500028 hereby invite the attention of General Public to notify the loss of Original Title Deed / Sale Deed No: 959 of 2002, Registered in the records of the Office of Sub Registrar Of Marredpally while under deposit with the branch by way of Equitable Mortgage in respect to the Housing Loan availed by Smt.R.V. Saraswathi W/o Jagadishchandra Late Rajanala, under reference vide Certificate No: 15202110231202244360, issued by the Government of Telangana, Police Department. Police Station: Tukaramgate and call for the one who incase of finding the document may kindly contact the undersigned.

Sd/-
Sri.M.Anil Kumar,
Branch Manager,
Union Bank Of India,
East Marredpally Branch.

IN THE COURT OF THE HON'BLE X ADDL. JUNIOR CIVIL JUDGE. CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 5281 of 2023

Between:-
Vangipuram Sita and others .....Plaintiffs
And
1. The Tahasildar Himayath Nagar Mandal, 2. All Concerned .....Defendants

To,
D-2 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of the Late Vangipuram Ramakrishna S/o.Late.V.Ranga Charlu, Who Died On 14-05-2021 and the suit is stands posted to 20/11/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on **20/11/2023** at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF COURT)
Sd/-
(Kanchi Rajagopal)
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
O.S No.5233 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[formeriy] Andra Bank
rep.by Manager. Credit Card Division
Head Office. Koti. Sulan Bazar, Hyderabad ...Plaintif.
AND
Mr.U.Ravi Kumar, S/o Mr. U.Venkat Rao, C/o. Mr. P.Pulla Rao, H.no..1S-8-184, Srinagar Lane. Near Andhra Bank Rotary Nagar, Khammam-507002.
Or
Mr.U.Ravi Kumar, S/o Mr. U.Venkat Rao, H.no.8-2-84B, Sundariah Nagar, Manuguru -507117. ..Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 5233 of 2022 on the file of Hon'ble III Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 1,83,806.50 to your credit card ending with no. -3000. You are therefore directed to appear in person or through Advocate on **30/11/23 at 10.30 a.m.** to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingty.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli,Hyderabad.
Cell: 98496-66587

IN THE COURT OF THE XXVII ADDL.CHIEF JUDGE :: CITY CIVIL COURT: AT SECUNDERABAD
O.S.No. 62 of 2022

Between:-
B.P. Vardhani & another .....Plaintiffs
AND
R.L.Narasimha & others. .....Defendants

To
N.Dora Babu, S/o Late Subba Rayudu, Aged about 46 Years, Occ: Serivce, Flat No.202, Second Floor, Sree Rama Residency. H.No.6-1-190/17, Padmarao Nagar, Secunderabad
M.Manmadha Rao (Dr.M.M.Rao), S/o Late Simhachalam, Aged about 58 Years, Occ: Pvt.Serivce, Flat No.202, Second Floor, Sree Rama Residency. H.No.6-1-190/17, Padmarao Nagar, Secunderabad .....Defendant Nos.7 & 8

NOTICE

That the above named plaintiffs herein filed the above suit against you for suit for Partition with separate possession and Declaration of Sale Deeds, Ratification Deed as Null & Void and the case is posted to 20-11-2023. Therefore you are hereby called upon to appear before the Hon'ble court above mentioned on **20-11-2023** at 10.30 AM either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.

(By order of the Hon'ble Court)
G.GOPALA CHARY,
M.A. KRISHNA RAO,
Advocates
Shop No.20, Sri Dattasai Complex.
RTC X Roads, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, HYDERABAD
O.S.No. 5101 of 2023

Between:-
Smt. Dubba Sravani W/o. Sri Dubba Naresh @ G. Sravani @ Garlapati Vishnupriya, ...Plaintiff
And
All Concerned. ...Defendant

To
All Concerned .. Defendant

NOTICE

Please take notice that the above said suit filed by the Plaintiff against the defendant for declaration, declaring the names of GARLAPATI VISHNUPRIYA, GARLAPATI SRAVANI Alias DUBBA SRAVANI are one and the same and belongs to Plaintiff only, the said suit is posted on **20-11-2023, at 10-30 AM** for your appearance, if you fail to appear in person or through an advocate on the said date and time, the matter will be heard ex-parte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
A.VENKATA NARAYANA RAO,
M BHARATH BHUSHAN
ADVOCATES
2-2-1100/1/A-F-3,Jaya Residency,
Nallakunta, Hyderabad-44,
Ph.No. 9848024716

CHANGE OF NAME

I, AREEF MOHAMMED (deponent - 1), son of Late JAFAR BASHA and SADIA BEGUM (deponent - 2), wife of AREEF MOHAMMED, residents of H. No. 4-97/10A, IDA Nacharam, Baba nagar, Hyderabad-500076, Telangana State. That in the passports of our children, Passport No. X9531306 (SHAIK MOHAMMED ABIDI) and Passport No. X9531307 (SHAIK MOHAMMED ADIL), the father's name is mentioned as SHAIK MOHAMMED AREEF instead of AREEF MOHAMMED, and the mother's name is mentioned as SHAIK SADIA BEGUM instead of SADIA BEGUM. We hereby request the relevant authorities to consider the same and kindly correct in our children's passports. Vide affidavit dated 28/10/2023

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSION JUDGE - CUM-VI ADDL. MSJ-CUM- FAMILY COURT RANGA REDDY DISTRICT, AT : KUKATPALLY
G.W.OP.NO. 45 OF 2023

BETWEEN:-
1. Syed Aariz S/o Late Syed Anwar, Aged about: 15 years, Occ: Student (Minor).
2. Syed Anas, S/o Late Syed Anwar, Aged about: 12 years. Occ: Student(Minor)
3. Syed Aahil. S/o Late Syed Anwar.
Aged about: 05 years, Occ: Student [Minor]
Rep. by their Mother (Natural Guardian) Smt. Syed Asma W/o Late Syed Anwar. .....PETITIONERS
VERSUS
All Concerned ..... RESPONDENT

NOTICE

Pls, take Notice that the Petitioners herein filed above GWOP case against the Respondents u/s 29 Guardian and Wards Act, and sough permission of the Court for alienation of the Following property of Minors childrens namely Syed Aariz Syed Anas & Syed Aahil. Therefore the general Public are hereby informed that if anybody having objections, you (All Concerned) may apperar before the Hon'ble VI Addl District and Session Judge cum-VI Addl MSJ -cum- Family Court AT: Kukatpally ON 18-01-2024 at 10:30 A.M. either in person or through advocate on the said date, otherwise case will be heard and determined in your absence as Exparte

Schedule of Property

All that the House bearing No.2-64/28/2/GF. (Ground Floor), having a plinth area 580 Sq. Fts, on Plot No.1 part, in Survey No.8 and plot No.10, in survey No.9, undivided share of land admeasuring 24 Sq. Yards or 20.06 Sq. Mtrs (out of total 120 Sq. Yards), situated at Gachibowli Village. Serilingampally Mandal & Municipality, Ranga Reddy District. T.S.andbounded by:
North: Stair Case and Corridor
South: 35-0" wide Road
East : Plot No. 11
West 15-0" wide Road.

(BY THE ORDER OF COURT)
P. HARI PRASAD REDDY
Advocate
Off: H.No. 4-6-97, Rambagh, Attapur, Hyderabad, T.S.
Tell No:8019500540

మనీష్ కుటుంబాన్ని పరామర్శించిన మధుయాష్కి



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లో బ్లైండ్స్ కాలనీలో గుంతలో పడి మరణించిన బాలుడు మనీష్ కుటుంబాన్ని కాంగ్రెస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి, గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలవాల్సిన బాలుడు మరణించడం బాధాకరం అని, భవిష్యత్తులో అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. శేఖర్ మామ, లింగాల కిషోర్, కాలనీ ప్రెసిడెంట్ రవి, యువ నాయకులు రవికాంత్, సామ మహేశ్వర్ రెడ్డి తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పరిశ్రమలకు నిలయంగా 'మహేశ్వరం'

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- మద్దతు సబితమ్మకే :బడంగ్ పేట్ కాలనీల అసోసియేషన్ల నాయకులు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా సంక్షేమాన్నికి పాటు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డికి అండగా ఉంటామని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల అసోసియేషన్ల నాయకులు తెలిపారు. ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ కాలనీల అసోసి యేషన్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కాలనీల నాయకులు మాట్లాడుతూ కాలనీల సంక్షేమ సంఘాలకు ప్రత్యేక విజన్ తో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేస్తున్న బీఆర్ఎస్ మహేశ్వరం అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. అభివద్ధి కొనసాగించుకుంటామని కాలనీల కార్యవర్గ సభ్యులు ముక్త కంఠంతో తెలిపారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తనపై ఎనలేని ఆదరాభిమానాలు చూపుతున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి



కేటీఆర్ ప్రత్యేక చొరవతో వేలాది కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివద్ధి చేసినట్టు తెలిపారు.ఇప్పటికే రెండు సార్లు ఆదరించి గెలిపించారని,మరొక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు, జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివద్ధికి కషి చేస్తున్నట్టు చెప్పారు. కార్పొరేషన్ పరిధిలో ట్రంక్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్టు తెలిపారు. నాలాల అభివద్ధికి రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు..తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ.280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్టు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో రూ.40 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్టు చెప్పారు. రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ.6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గములో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్టు, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందు బాటులోకి వస్తుందన్నారు. పరిశ్రమలకు నిలయంగా మహేశ్వరం నియోజకవర్గం మారిందని, నియోజకవర్గములో 491 పరిశ్రమలు ఏర్పాటు కాగా మరికొన్ని ఒప్పందాల దశలో ఉన్నాయన్నారు. 12,350 కోట్ల పెట్టుబడులు రాగా 42 వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బీమిడి స్వప్న జంగారెడ్డి, అర్జున్, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి,లిక్కి మమత కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురంలో గల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు స్వర్ణ మాధురి ఆధ్వర్యంలో, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ సమక్షంలో పార్టీలో పలువురు మహిళా కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మహిళా కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాల నచ్చి మహిళా కార్యకర్తలు పార్టీలోకి వలస వస్తున్నారన్నారు.



బీఆర్ఎస్ పార్టీ జలవిహార్‌లో నిర్వహిస్తున్న మైనార్టీ జాయినింగ్ కార్యక్రమానికి కార్వాన్ నియోజకవర్గం నుంచి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ మిత్ర ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ నుంచి భారీగా తరలిన వివిధ డివిజన్ల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, శ్రేణులు.

నవతెలంగాణ - ధూల్ పేట్

మహావీర్ అరణ్య వనస్థలి పార్క్‌లో త్వరలో ఓపెన్ జిమ్

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎల్.బి.నగర్ అభ్యర్థి, శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆటోనగర్ మహావీర్ అరణ్య వనస్థలిలో వాకర్స్ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వాకర్స్ సభ్యుల మద్దతు మీకు తప్పకుండా ఉంటుంది అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. మహావీర్ అరణ్య వనస్థలి పార్క్ నందు ఓపెన్ జిమ్ మంజూరు కావడం జరిగిందని గుర్తు చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఫారెస్ట్ అధికారుల అనుమతి లేనందున అట్టి ఓపెన్ జిమ్స్ ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఫారెస్ట్ అధికారుల నుంచి



అనుమతి తీసుకొని ఓపెన్ జిమ్ తప్పకుండా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఇట్టి పార్క్‌ను కూడా అన్ని విధాలుగా ఆధునికీకరణ చేయిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. మరోసారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,వాకర్స్ సభ్యులు విజేందర్ రెడ్డి,గుత్తా లక్ష్మణ్ రెడ్డి, శ్రావణ్, సునీల్, సుధీర్,ఉమేష్,జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ సెవెన్ హిల్స్ కాలనీ, మన్సూరాబాద్‌లలో బీఆర్ఎస్ ఎల్‌బీ నగర్ అభ్యర్థి దేవిరెడ్డి సుదీర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి బీఆర్ఎస్ నాయకులు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ సోమవారం ప్రచారం నిర్వించారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివద్ధిని గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ మరోసారి పనిచేసే ప్రభుత్వానికి ,నాయకునికి పట్టం కడితే మన ప్రాంతం మరింత అభివద్ధి చెందుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, ఉద్యమకారులు సతీష్ యాదవ్, సుర్వి రాజు, గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ కత్తుల రాంబాబు, రవి, ప్రమీల, సాయి పాల్గొన్నారు.

నేడు హయత్ నగర్ -2 డిపో డయల్ యూవర్ డీఎం

నవతెలంగాణ-హయత్‌నగర్

ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న వారికి డ్రైవర్లు, కండక్టర్ ల నుంచి వస్తున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరాతీసి, వాటి పరిష్కారానికి గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం 31.10.2023 మంగళవారం (నేడు) ఉంటుందని హయత్ నగర్ -2 డిపో మేనేజర్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4:00 నుంచి 5:00 వరకు నిర్వహించబోయే డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంలో హయత్ నగర్,ఎన్జీవోస్ కాలనీ పరిసర ప్రాంత ప్రయాణికులు పాల్గొని విలువైన సూచనలను సలహాలు తెలియజేయవలసిందిగా కోరారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9959226419.

వనస్థలిపురంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

- ఓటర్లకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం :

వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎన్నికల నేపథ్యంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుష్మ థియేటర్ నుంచి రైతు బజార్ మీదుగా సాహెబ్ నగర్ హనుమాన్ దేవాలయం వరకు వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి నేతత్వంలో వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపురం పోలీసులు, సీఐ ఎస్ ఎఫ్ బలగాలు బ్లాక్ మార్చ్ నిర్వహించారు., వనస్థలిపురం ఏసిపి భీమ్ రెడ్డి, వనస్థలిపురం సీఐ డి. జలంధర్ రెడ్డిలు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని క్రిటికల్ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా వారికి ధైర్యం చెప్పే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఫ్లాగ్ మార్చ్ తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు, డీఐలు వెంకట్, ఎస్సైలు జగన్, ఏడుకొండలు, మాధవరెడ్డి, రవి, నర్సింగ్ రాథోడ్లతో పాటు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జరగబోయే ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి, బందోబస్తుపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

పేద విద్యార్థుల చదువుకు సహకారం ఉంటుంది

- డీడీఎల్ ట్రస్ట్ చైర్మెన్ శరత్ బాబు



నవతెలంగాణ-చైతన్యపురి

సమాజంలోని పేద విద్యార్థుల చదువు కోసం డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందు ఉండి సేవ చేస్తుందని ఆ ట్రస్ట్ చైర్మెన్ శరత్ బాబు అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలో 53 ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ. 5 లక్షల విలువైన వాటర్ డిస్పెన్సర్స్ ను రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధ్ర రావు చేతుల మీదుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం అల్పాహారము, బోజనము చేసే సమయంలో విద్యార్థులకు నీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ డిస్పెన్సస్ అందించడం జరుగుతుందని తెలిపారు .మనం సంపాదించిన సంపాదనలో కొంత భాగం సమాజసేవకు వినియోగించాలని ఉద్దేశం తోనే ట్రస్ట్‌ను స్థాపించి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరింత మంది పేద విద్యార్థులను ఆదుకునేందుకు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణమిత్రను తన నివాసంలో కలిసి సన్మానిస్తున్న ప్రయివేటు స్కూళ్ల అసోసియేషన్ సీనియర్ ప్రతినిధి గాలయ్య తదితరులు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

పేదింటి అమ్మాయి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-నాగోల్

ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి పెండ్లికి సోమవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మెన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ప్రతినిధి వాణి నివాసంలో ఆమె చేతుల మీదుగా మంగళసూత్రం, మెట్టెలు,చీరె, గాజులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు తల్లి శ్రీలత, వారి కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.



మలక్‌పేట్‌లో ఎంఐఎంను ఓడించండి

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

మలక్ పేట్‌లో ఎంఐఎంను ఓడించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలుగు దేశం సీనియర్ నేత, మలక్ పేట నియోజక వర్గంలో గట్టి పట్టున్న నేత ముజఫర్ అలీఖాన్ సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలో కాంగ్రెస్ సీనియర్ నేత విజయసింహా రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌కు తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ముజఫర్ అలీ చేరికతో మలక్ పేట్‌లో కాంగ్రెస్ గెలుపు సాధ్యమే అన్నారు. నాయకుల చేరికతో కాంగ్రెస్ బలం పెరిగిందని తెలిపారు. ఎంఐఎంను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా విజయ సింహారెడ్డి మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు , ప్రజా సేవకుడైన షేక్ అక్బర్ గెలిస్తే మలక్‌పేట్ నియోజకవర్గం



అభివృద్ధి చెందుతుందని అన్నారు. వందల మంది కార్యకర్తల చేరికలతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్తేజం, పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

షేక్ అక్బర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా మలక్‌పేట్ నియోజకవర్గం అభివృద్ధికి అమడ దూరం లో ఉందన్నారు. యువత మద్దతు తో మలక్ పేట్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని మలక్ పేట్‌లో చూపిస్తాను అన్నా రు. తాగు నీరు, రోడ్ల సమస్యను పరిష్కరి స్తానని, మూసి ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.

నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన జరుగాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కొత్తగా రాజకీయంలోకి రావడం కాంగ్రెస్ పార్టీ వెంటనే మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని... ఎంఐఎంలో అయో మాయం నెలకొన్నది అన్నారు. ఎంఐఎంను ఓడించాలి అంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని తెలిపారు. బీజేపీ, ఎంఐఎం, బిఆర్ ఎస్ ఒక్కటే అన్నారు. మలక్‌పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని చెప్పారు.



సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో జల్ పల్లి మునిసిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వై. జనార్దన్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎం.పి. టి.సి రాజు, మాజీ వార్డు సభ్యులు గిరి,నాయకులు వై. రామారావు, జామరాజు, బోద్దుల స్వామి,జామ నాగేష్, పోలే రవి, మంద ప్రశాంత్, మంద రాజు, వై. జంగయ్య, పోలే రాజు, పోలే రవి, వై మహేందర్ డాన్, ఏ. శివప్రసాద్, వై. సదానందం,పెండ్యాల యాదగిరి, యోహన్,యంజాల శ్రీనాథ్,వై. అన్వేష్, జామ భాస్కర్,వై. సన్నీ,వై. సాయి,జామ చింటూ,వై. వెంకటేష్ లు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద బడుగు బలహీనవర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు.కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గాన్ని అభివద్ధి చేసిన తనను తిరిగి ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటమ్మ, సత్తి రెడ్డి, సాదిక్ బాయ్, గోపాల్ రెడ్డి, సత్తయ్య, జంగయ్య, ఇదిరీస్, వై. జీవన్, మంద నరేందర్, సోషల్ మీడియా విభాగం సయ్యద్ అబ్బాస్ పాల్గొన్నారు.



బాలాపూర్‌లో కుల సంఘాల ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ గ్రామంలో పలు కుల సంఘాల నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్తీలో పలువురు మహిళలు బీజేపీ చేరారు. తర్వాత కుర్మ సంఘం నేతలు బీరప్ప ఆలయంలో ఘనంగా సత్కరించారు. బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పెరమోని నరేష్, రంగనాథ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అందరూ కష్టపడి పనిచేసి బీజేపీ విజయం సాధించే వరకు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ దడిగ శంకర్, నాయకులు ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దోచేది ఎక్కువ.. ప్రజలకు ఇచ్చింది తక్కువ

- లిక్కర్‌తో ప్రజల రక్తం తాగుతున్న కేసీఆర్..
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ - మీర్‌పేట్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చింది తక్కువ అని, ఆయన దోచుకున్నది ఎక్కువ అని బీజేపీ ఎన్నికల ఏర్పాట్ల చైర్మెన్ ఈటల రాజేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సిద్దాల దశరథ తన అనుచరులతో బీజేపీలో చేరిన సందర్భంగా జిల్లెలగూడలో అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో జనాలకు ఇచ్చేది తక్కువ.. మద్యం, బెల్ట్ షాపుల ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ దోచుకుంటున్న సొమ్ము ఎక్కువని అన్నారు. సీఎం కేసీఆర్ పాలన పోతేనే రాష్ట్రంలో కరెంట్ బిల్లులు తగ్గుతాయని, నిరుద్యోగభతి, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయని చెప్పారు. మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు మాట్లాడుతూ మంత్రి సబితమ్మకు కాలనీలను ముంచుడు ..తేల్చుడూ.. తప్పా అభివృద్ధి తెల్వదన్నారు.




స్థానికులకు కాకుండా ఇక్కడ ఓటు లేని వాళ్లను చేవెళ్ల నుంచి వలస పక్షులను తెచ్చి మహేశ్వరాన్ని అన్ని రంగాల్లో నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్దాల దశరథ్ కురుమ, మహేశ్, పాండు నాయక్ సహా సీనియర్స్ అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, జస్వ పాపయ్యగౌడ్, కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, గోవర్దన్ రెడ్డి, ఛైర్మన్ మధుమోహన్, మదన్ మోహన్ గుప్తా, మహిళామోర్చా అధ్యక్షురాలు సుజాతాగౌడ్, అనితానాయక్, జీఎస్ లు గాజుల మధు, సోమేశ్వర్ సహా ప్రజాప్రతినిధులు సహా బీజేపీ, బీజేవైఎం, మహిళామోర్చా సహా అన్ని మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

'రేషన్ షాపులో ప్లాస్టిక్ బియ్యాన్ని అరికట్టాలి'

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



రేషన్ షాపులో సరఫరా చేసే రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యాన్ని విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం తహసీల్దార్ రవీందర్ దత్తుకు సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్న పిల్లలు, పేదలు తినే రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. తక్షణమే రేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించాలని తహసీల్దార్‌ను కోరినట్టు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు బూరుగుల ప్రభాకర్, సురేష్ ,శివలింగం తదితరులున్నారు.



ముగిసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణా శిబిరం

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28, 30 తేదీలలో రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఇదివరకు ఉన్న, కొత్తగా ఎంపికచేసిన ప్యారా లీగల్ వాలంటీర్లకు శిక్షణా శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోమవారం జరిగిన శిక్షణ శిబిరం లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా , శ్యామల దేవి, అమిత రాణి ప్యారా లీగల్ వాలంటీర్లకు లేబార్ చట్టాలు, పిల్లలకు సంబందించిన చట్టాలు, ఆస్తికి సంబంధించిన చట్టాలు, లీగల్ సర్వీసెస్ చట్టాల గురించి ప్యారా లీగల్ వాలంటీర్లకు వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా మాట్లాడుతూ " ప్యారా లీగల్ వాలంటీర్లు అందరు పేదలకు కోసం పని చేయాలని కోరారు. ఈ రెండు రోజులు శిక్షణ తీసుకున్న ప్యారా లీగల్ వాలంటీర్లందరికి త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామని చెప్పారు. ప్యారా లీగల్ వాలంటీర్స్ అందరు న్యాయ సేవ సంస్థ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు.

హయత్‌నగర్‌లో రూ. 1,99,500 నగదు పట్టివేత

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద అంబర్ పేటకు చెందిన జానయ్య అనే వ్యక్తి నుంచి సోమవారం రూ. 1,99,500నగదును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

'దళితుల భూములను దళితులకే ఇవ్వాలి'

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని సర్వే నెంబర్ 119,63 లోని దళితుల భూములను దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాలాపూర్ మండల రైతు సంఘం ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతరేకంగా బాధిత రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు యాదయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా భూమిని నమ్ముకొని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళిత రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. వ్యవసాయ భూమిలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి అండతోనే కర్రిమొల్లాద్దిన్ వారి కుటుంబ సభ్యులు భూ కబ్జాదారులు దళిత రైతులను బౌన్సర్లతో కొట్టించి కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దళితుల భూమిలో అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావుకు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్.. భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చి వారం రోజుల్లో ఇరు పక్షాలతో మాట్లాడి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకురాలు ఇందిర, భూమి భాదితులు బద్ర మొని భాస్కర్,బండి మల్లేష్,చిర్ర రాజు, శ్రీనివాస్, బోయిని ఎల్లయ్య,మంత్రి అశోక్, బండారి కొమరయ్య, యాదగిరి,రాహుల్, శశి పాల్ గౌడ్, కర్రే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటును వినియోగించుకోవాలి

- రాచకొండ సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్



నవతెలంగాణ-హాయత్ నగర్

ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ కూడా ప్రశాంతంగా వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి రాచకొండ పోలీసులు అంతా సిద్ధం చేశారని రాచకొండ సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. సోమవారం ఎల్‌బీనగర్ లో ఏర్పాటు చేసిన సీపీ క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసామని, కమిషనరేట్ వ్యాప్తంగా 19 ప్రధానమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ చెక్ పోస్ట్‌లో పోలీసులతోపాటు కేంద్ర బలగాలు కూడా విధుల్లో ఉన్నాయని చెప్పారు. ప్రతీ చెక్ పోస్ట్‌లో షిఫ్టుల వారిగా 12 మంది పోలీసులు విధుల్లో ఉంటారని, ప్రతీ నియోజకవర్గంలో మూడు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఉంటాయన్నారు. వీటితోపాటు స్టాటిస్టికల్ టీమ్స్ కూడా ఉన్నాయన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాచకొండ వ్యాప్తంగా ఇప్పటికే 12 ఫ్లాగ్ మార్చ్‌లు పూర్తి చేశామని, రాచకొండ వ్యాప్తంగా 3326 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఒక వెయ్యి 31 లైసెన్సుడ్ వెపన్స్ ఉన్నాయని, ఇందులో ఇప్పటికే 861 డిపాజిట్ అయ్యాయని తెలిపారు. సరైన పేపర్లు క్యారీ చేస్తే నగదు సీజ్ చెయ్యమన్నారు. ఎన్నికల అధికారుల గైడెన్స్ ప్రకారం నగదు రవాణా చేయాలని, ఇప్పటివరకు రాచకొండలో 36 కోట్లు సీజ్ చేశామన్నారు.

మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ



కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

బీజేపీ కులాల ,మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారంలో రావడానికి చూస్తున్నదని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆర్కే పురం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నేతలతో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ కేటాయించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గతంలో నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని ఇప్పుడు కూడా ప్రజలకు సేవ చేసేందుకే మీ ముందుకు వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు ఐక్యంగా ఉండి పార్టీని గెలిపించుకుందామన్నారు. పార్టీ ఆరు గ్యారెంటీ లతో ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. బీజేపీకి సోషల్ మీడియాలో ప్రచారమే తప్ప క్యాడర్ లేదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, అమోందర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, హైటెక్ రాము తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ భర్త పై పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని పిగ్లిపూర్ గ్రామంలో యాదవ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తుండగా గ్రామ సర్పంచ్ భర్త కోట లక్ష్మారెడ్డి ఈ భూమి తమదంటూ అడ్డుకోవడంతో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని తమకు చెందిన భూమిలో యాదవ సంఘం కమిటీ హాల్‌కు భూమి పూజ చేస్తుండగా గ్రామ సర్పంచ్ భర్త కోటా లక్ష్మారెడ్డి,అతని సోదరులు కోట యాదిరెడ్డి కోట రాంచంద్రారెడ్డి, కోట దన్ సాగర్ రెడ్డి, కోట ప్రతాపరెడ్డి, కోట సుధాకర్ రెడ్డిలు ఈ భూమి వారిదంటూ ఎలాంటి డాక్యుమెంట్ చూపించకుండా భూమి పూజ కార్యక్రమాన్ని అడ్డుకొని దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేశారని యాదవ సంఘం సభ్యులు ఆరోపించారు. తదనంతరం

ఎన్నికలకు అంతా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అంతా సిద్ధం చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ వివరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్, డైరెక్టర్ ఎలక్షన్ ఎక్స్ పెండేచర్ పంకజ్ శ్రీవాస్తవ, తెలంగాణ సీఈఓలతో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై న్యూఢిల్లీ నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నవంబర్ 3న నామినేషన్లు వేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్ఓ కార్యాలయం వద్ద లా అండ్ ఆర్డర్, నామినేషన్ సందర్భంగా అఫిడవిట్ పరిశీలన, క్లైమ్ అండ్ అబ్జెక్షన్స్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, నిఘా, సీజ్ చేసిన మొత్తం విడుదలకు జిల్లా ఫిర్యాదులు కమిటీ ఏర్పాటు పని తీరుపై అడిగి తెలుసుకున్నారు. మద్యం వివరాలు, ఈ.వీ.ఎం ర్యాండమైజేషన్ ఇతర ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర సిఈఓ అదనపు, జాయింట్ సిఈఓ లతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర జిల్లా ఎన్నికల అధికారులు ఏర్పాట్లపై వివరించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులకు వివరించారు. .నగదు, ఆభరణాలు, మద్యం, గంజాయి, మత్తు పదార్థాలను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా వేశామన్నారు. ఎన్నికలకు సంబంధం లేని నగదు, ఆభరణాలు జిల్లా పిర్యాదులు కమిటీ ద్వారా విచారణ చేసి బాధిత వ్యక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సిపి సందీప్ శాండిల్యా, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, జిల్లా కలెక్టర్, డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్ శంకరయ్య, నోడల్ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ లు, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్ తదితరులు పాల్గొన్నారు.



టీ.వీ. ప్రజా జీవితంలో భాగమైంది

- ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ

నవతెలంగాణ-కల్చరల్

బుల్లి తెర టీ.వీ.ప్రజా జీవితం లో భాగమైందనీ అందువల్ల ఆ రంగం లోని యాంకర్లు భాష ,ఉచ్చారణ, ఆహార్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ.రమణ సూచించారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జీ.వీ.అర్.కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ లో తెలుగు టెలివిజన్ యాంకర్లు కు పురస్కార ప్రదాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొని కాంతి, శ్రీలత, అక్షయ,గాయత్రి, మోనిష,నవీన్ కుమార్,వంశీ కొడాలి, స్వప్న, హరీష, చందు, రవలిక, ఆశాజ్యోతి, జమీమ, అనిల్ కుమార్, గీతాంజలి,విజయ్,సాయి సుధ లకు అవార్డ్స్ బహూకరించి మాట్లాడారు. లక్షల మంది టీ.వీ.లోని యాంకర్లు, న్యూస్ రీడర్స్ పై దృష్టి ఉంటుందని అన్నారు. పురస్కారాలు బాధ్యతను పెంచుతాయని గ్రహించి మీ రంగం లో మరింత నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షత వహించిన సభలో దక్షణ మధ్య రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ రామ కృష్ణ, ఆత్మీయ నిర్మల, అదిలీల ఫౌండేషన్ ఆదినారాయణ తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకుడు వెంకట రెడ్డి స్వాగతం పలికారు దీపిక వ్యాఖ్యానం చేసిన కార్యక్రమానికి తొలుత టీ.వీ. శిరీష నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

ప్రజాస్వామ్యంలో దాడులు సమంజసం కాదు



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యశోద ఆస్పత్రిలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో తలపడాలి కానీ.. భౌతిక దాడులకు దిగడం సరైంది కాదన్నారు. తెలంగాణ లో ఈ పద్ధతి ఎప్పుడూ లేదని.. మొదటిసారి జరిగిందని చెప్పారు. ప్రభాకర్ రెడ్డి చాలా సౌమ్యుడు.. చీమ కి కూడా హాని తలపెట్టని వ్యక్తికి గన్ మెన్ అప్రమత్తతో ప్రాణహాని తప్పిందన్నారు. పార్టీ సిద్ధాంతాలు చెప్పుకుంటూ ప్రజల్లోకి వెళ్ళాలి కానీ... భౌతిక దాడులు సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గురించి ప్రపంచమే చెప్పుకుంటోందని తెలిపారు. ప్రభాకర్ రెడ్డికి పెద్దగాయం అయ్యిందని.. అయిదు గంటలుగా సర్జరీ జరుగుతోంది అంటేనే అర్థం చేసుకోవాలన్నారు. ప్రభాకర్ రెడ్డి పై దాడిని అంత ఆషామాషీగా తీసుకోకూడదన్నారు. ఈ దాడితో బీఆర్ఎస్ అభ్యర్థుల్లో భయాందోళన నెలకొందని.. ఎలక్షన్ కమిషన్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు భద్రత కల్పించాలని అన్నారు సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ తలసాని సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు

కేపీ వివేకానంద్ భారీ మెజార్టీతో గెలుస్తారు..



● అబ్దుల్ ఖాదర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ భారీ మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని రంగారెడ్డి నగర్ డివిజన్ వార్డు సభ్యులు, సంఘ సేవకులు ఎండి. అబ్దుల్ ఖాదర్ అన్నారు. సోమవారం ముంబై నగరంలోని సిద్ధి వినాయక దేవాలయం ,హాజీ ఆలీ దర్గాలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలు, యువజన నాయకులు తుమ్మ నవీన్, అల్లావుద్దీన్, ఎండి. ఫారూఖ్, యాకుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అఖండ మెజార్టీతో గెలిపించాలి



● కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మేజార్టీతో గెలిపించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 4వ ఫేస్, వెంచర్ 2లలో ఆయన ఇంటింటికి తిరిగి పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారావును అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ..సంక్షేమ కార్యక్రమాలతో కూకట్‌పల్లి నియోజకవర్గం ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, సాయిబాబా చౌదరి, కట్టా నరసింగరావు, వెంచర్ 2 అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారు

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,
ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ "ప్రజా ఆశీర్వాద సభ " సూరారంలోని బీమా గార్డెన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఉమ్మడి రాష్ట్రంలో కలిసి ఉన్నపుడు నాడు పవర్ హాలిడేలు, మంచినీటి కష్టాలు నేడు లేవన్నారు. రాష్ట్రంలోని ఆడపడుచుల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు, ఆసుపత్రిలో చేరి అప్పుల పాలైన నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, చేసిన సంక్షేమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఒక్క నెల రోజులు ప్రజలందరినీ కలుస్తూ పనిచేస్తే రాబోయే ఐదు సంవత్సరాలు మనమంతా ప్రజల కోసం పనిచేయవచ్చన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని సీఎం కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎస్. వాసు ఆధ్వర్యంలో 100 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్ రాజు, కేపీ వివేకానంద్ కండువా కప్పి పార్టీలోకి సాదనంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు 130 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కళ్యాణి శ్రీనివాస్, 130 డివిజన్ ఎస్సీ మోర్చా కార్యదర్శి డీ.రవి, సత్యవతి, అడబాల తనుజాలత, నెల్లూరి యామిని, మౌనిక, నీల వారి బృందం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ ఎమ్.ఎన్ రెడ్డి నగర్‌లో భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళన సభకు భారీగా తరలివచ్చిన అక్క చెల్లెలకి అన్న తమ్ములకి అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి పనులను శాశ్వతంగా కొనసాగించేందుకు మరో మారు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకపోవాలని కోరారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 132-డివిజన్ ఎలక్షన్ కో- ఆర్డినేషన్ కమిటీ మెంబర్స్, కాలనీ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, జి.ఎస్ శంకర్, భరత్, రాము, శ్రావణ రెడ్డి, ఎన్.ఎల్ మోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు హ్యాట్రిక్ విజయాన్ని అందిద్దాం



● కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం సోమవారం మాధవి నగర్ లో నిర్వహించారు. ఇందులో భాగంగా కార్పొరేటర్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి రాబోవు ఎన్నికలలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటివరకు సీఎం కేసీఆర్ చేపట్టిన పలు ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను డివిజన్ పరిధిలో పాటల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించారు. ప్రధాన కూడళ్ళల్లో మీటింగ్ ఏర్పాటు చేసి, అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, తిరుపతి, బాబా భాయ్, భాగయ్య లతీఫ్, గోపాల్, రవి, శశి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మరోసారి గెలుపునకు దోహదపడతాయి..



● కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ హస్మత్ పేట్ హరిజన బస్తీ నుండి ఓల్డ్ బోయినపల్లి కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాదయాత్రను ప్రారంభించారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజక వర్గం పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. హస్మత్ పేట్ ఎస్సీ బస్తీ, వడ్డెర బస్తీ, పాముల బస్తీ, లైన్స్ టౌన్ కాలనీ వాసులు కలసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్ కర్రే లావణ్య, గడ్డం నర్సింగ్ రావు, ఇర్ఫాన్ భాయ్, హరినాథ్, లలిత, బుర్రి యాదగిరి, జాహంగీర్ భాయ్, సీనియర్ మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, ఎంఎన్ వై సంఘం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం

● ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్‌ని హ్యాట్రిక్ సీఎం చేద్దామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ,స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి నగర డివిజన్ గురుమూర్తి నగర్‌కు చెందిన మైనార్టీ నాయకులు అర్షద్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత తొమ్మిదేండ్ల కాలంలో అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గురుమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన అఫ్సరీ, అర్షద్, షాహ, జావీద్, సదర్, అరిఫత్ కలీం ఖాన్, అహమద్, సల్మాన్, అజ్జుతో పాటుగా వారి మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓకాంర్ రెడ్డి, సయ్యద్ మజాద్, అక్బర్, అజాద్ పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులు వేగవంతం చేయాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రయినేజీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులకు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీ పరిధిలో జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ పనులను కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రయినేజీ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని స్థానికుల నుండి ఏవైనా ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రావుల పృధ్వి , సింగారం మల్లేష్, ఆంజనేయులు, యాదగిరి రెడ్డి, చక్రధర్, మురళీకృష్ణ, నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని మల్కాజిగిరి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం పంగ కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, కార్మిక నాయకులు నారాయణ, మారయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమాను దేశంలో ఎక్కడలేని విధంగా అందించి ఆదుకుందని ప్రతి కార్మికుడు కూడా మిగతా కార్మికులకు ప్రమాద బీమా సంబంధించిన పీఈసీ కార్డు నమోదులను చేపించి కార్మికులకు సహాయపడాలన్నారు. కార్మికుల పక్షపాతంగా ఉండే టీఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టి.అలోక్, నర్సింగ్, సుధా, బొమ్మకంటి నాని, అనిల్, లడ్డుశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-దుండిగల్

ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ఓటు హక్కు కలిగిన వారందరూ ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగం తెలుసుకోవాలని మేడ్చల్ జిల్లా స్వీప్ అధికారులు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఓటు అవగాహన ఓటు హక్కు ప్రాధాన్యతపై కార్యక్రమం (స్వీప్) ను మున్సిపల్ పరిధిలోని గాగిల్లాపూర్‌లోని వార్డ్ ఆఫీస్, గాగిల్లాపూర్ తాండ నందు నిర్వహించినారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన అందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కు పొందిన వారందరూ వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా అందరిచేత ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా(స్వీప్) అవగాహన అధికారి (ఏపీఎం) లతా, జిల్లా స్వీప్ అవగాహన అధికారి (డి.పి.ఎం) సురేష్, మున్సిపల్ కమీషనర్ కే.సత్యనారాయణ రావు గారు, గండిమైసమ్మ ఎం ఆర్ ఓ సుచరిత, మున్సిపల్ మేనేజర్ టి. నర్సింహులు , ఎలక్షన్ ఆపరేటర్ శ్రీను, మెప్మా (సి ఓ)మంజుల, వార్డ్ ఆఫీసర్స్, బిఎల్ఓలు, ఎలక్షన్స్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలి



- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శైలజ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

18 ఏండ్ల వయస్సు ఉన్న విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ సూచించారు. సోమవారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా విభాగం, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మిషన్ 29 లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించు కోవడమే కాకుండా తమ తల్లి దండ్రులు, బంధువులతో పాటు మీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు కూడా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. 2018 మల్కాజిగిరి అసెంబ్లీ ఎన్నికల్లో 53.19 శాతం ఓటింగ్ నమోదు అయిందని తెలిపారు. ఈసారి ఎన్నికలలో అదనంగా 10 శాతం ఎక్కువగా నమోదయి 63 శాతంగా ఉండాలని, దీనికి విద్యార్థిని విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. మల్లి కార్జున్, కోఆర్డినేటర్ రాములు, ఎలక్షన్ రిసోర్స్ పర్సన్ జయంత్ తోపాటు జాతీయ సేవా విభాగము అధికారులు డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ జి ఎన్ జగన్, జి. మల్లిక తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధి అంజయ్య నగర్ (బి) బ్లాకులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గడపగడపకు తిరుగుతూ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి. వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటంర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం దగ్గరగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనా లను పట్టించుకోలేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తారి మారయ్య, సయ్యద్ రషీద్, వేణు యాదవ్, పల్లా వెంకటరెడ్డి, చెల్లోజు బిక్షపతి చారి, మనోజ్, గణేష్ ,మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఆగని వలసల పర్వం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం మొదలైంది. గత వారం రోజుల క్రితం అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి పలువురు కీలక నేతలు, నాయకులు వారి అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లోకి చేరారు. తాజాగా సోమవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గం లోని 132 డివిజన్ వెన్నెలగడ్డకి చెందిన దాదాపు 100 మంది, 127 డివిజన్ గాంధీ నగర్‌కి చెందిన దాదాపు 200 మంది, 125 డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన దాదాపు 100 మంది, 126 డివిజన్ శ్రీనివాస నగర్‌కి చెందిన దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న 6 గ్యారెంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు ఆకర్షతులు అవుతున్న వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం..



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావును గెలిపించాలని కోరుతు ఆయనకు మద్దతుగా సోమవారం వినాయక నగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్, పిట్ల నాగరాజుల ఆధ్వర్యంలో సోమవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అక్కడి నుండి ఎమ్మెల్యే మైనంపల్లిని మళ్ళీ గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరచిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మళ్ళీ మల్కాజిగిరిలో మైనంపల్లిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, సతీష్ చారి, వెంకటేష్ చారి, పార్థు చారి ఆశ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. జీడిమెట్ల 132 డివిజన్ ఎన్సీఎల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో కాలనీ అసోసియేషన్ సభ్యులతో కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సమావేశమై, ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దానికి కాలనీ అసోసియేషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి ఈసారి బిజెపికి మద్దతు ఇచ్చి, శ్రీశైలం గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
15
మంగళవారం | అక్టోబర్ 31 . 2023 | www.navatelangana.com

ప్రచార రథాలకు కాంగ్రెస్ నాయకుల పూజలు



నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు మద్దతుగా మేడ్చల్ మండలంలో నిర్వహించే ఎన్నికల ప్రచార రథాలకు సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని గడి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చాపరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపి లక్ష్యంగా నిరంతరం పనిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వేవ్ కనబడుతుందన్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్‌లో వజ్రేష్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సందీప్ రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

ఐఎంఎఫ్ఎస్ మాదాపూర్ శాఖ ప్రారంభం

- విదేశీ విద్యకు అద్భుతమైన మార్గదర్శకత్వం
- పూర్వ విద్యార్థులతో అనుసంధానం
- ప్రవేశ పరీక్షల్లో మంచి స్కోర్లు సాధించేందుకు శిక్షణ
- కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే పేరెన్నికగన్న, అత్యంత విశ్వసనీయమైన అంతర్జాతీయ విద్యా కన్సల్టెన్సీ అయిన ఐఎంఎఫ్ఎస్ సంస్థ కొత్త శాఖను మాదాపూర్‌లో ఘనంగా ప్రారంభించింది. మాదాపూంలోని ఎస్ఎస్ ఎస్టేట్స్ మూడో అంతస్తులో గల ఈ కార్యాలయాన్ని పలువురు ప్రముఖులు విచ్చేసి ప్రారంభించారు. విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు సమగ్రమైన మద్దతు ఇవ్వాలని, సరైన దారి చూపించాలన్న లక్ష్యంతో ఐఎంఎఫ్ఎస్ మాదాపూర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యకు పెరుగుతున్న డిమాండును గుర్తించిన ఐఎంఎఫ్ఎస్.. విద్యార్థులకు, విదేశాల్లో చదువుకోవాలన్న వారి కలలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఐఎంఎఫ్ఎస్ మాదాపూర్ ఎడ్యుకేషనల్ సెమినార్లు, కెరీర్ కౌన్సెలింగ్, ఎడ్యుకేషన్ ఫెయిర్లను నిర్వహించి విద్యా నిపుణులు, పరిశ్రమ నిపుణులు, పూర్వ విద్యార్థులతో విద్యార్థులను అనుసంధానం చేస్తోంది. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ "జీఆర్ఈ, జీమ్యాట్, టోఫెల్, ఐఈఎల్ టీఎస్, ఎస్ఏటీ లాంటి ప్రామాణిక పరీక్షల్లో విద్యార్థులు మంచి స్కోర్లు సాధించడంలో సహాయపడటానికి మా సంస్థకు చెందిన ప్రత్యేకమైన టెస్ట్ ప్రిపరేషన్ విభాగం కట్టుబడి ఉంది. ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సంస్థల్లో విద్యార్థులు విజయవంతంగా ప్రవేశాలు పొందడానికి ఈ స్కోర్లు గణనీయంగా దోహదం చేశాయి. గత ఐదేండ్లలో ఐఎంఎఫ్ఎస్ మాదాపూర్ వివిధ విద్యా నేపథ్యాలకు చెందిన సుమారు 1000-1200 మంది విద్యార్థులకు సేవలు అందించింది" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, టీఎస్ఎస్సీ మాజీ ఛైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీసాగర్, ఐఎంఎఫ్ఎస్ వ్యవస్థాపకుడు, సీఈఓ కేపీ సింగ్, డైరెక్టర్లు వేములపాటి అజయకుమార్, మేడిశెట్టి శ్రీనివా స్, సెయింట్ ట్రైబ్ వ్యవస్థాపకుడు లక్కరాజు శ్రీకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో వక్ఫ్ బోర్డు భూ బాధితులు



- మేడ్చల్ అసెంబ్లీలో 400 మంది నామినేషన్లు వేస్తామని ప్రకటన

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని వక్ఫ్ బోర్డు భూ బాధితులు ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్‌లోని పెంటారెడ్డి కాలనీలో వక్ఫ్ బోర్డు జేఏసీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 400 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసి నిరసన తెలిపేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ దశాబ్దాల క్రితం చేసిన లే అవుట్ లలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి ముప్పై సంవత్సరాల అనంతరం వక్ఫ్ బోర్డు భూములంటు చీకటి జీవో తెచ్చి పదివేల కుటుంబాలను రోడ్డు పాలు చేశారని వాపోయారు. దీనిపై ప్రభుత్వానికి అనేక సార్లు వినతి పత్రాలు అందించిన లాభం లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శ్రీధర్, కో ఛైర్మెన్‌లు కె. కిరణ్ కుమార్ రెడ్డి,కొత్త కిషోర్ గౌడ్ ,గోనె శ్రీనివాస్, వక్ఫ్ బోర్డు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్ గాంధీనగర్‌కు చెందిన బస్‌స్టాప్‌ను ప్రయివేటు వ్యక్తులు పడగొట్టిన విషయాన్ని ఎండీ టీఎస్ఆర్టీసీ వీసీ సజ్జనార్‌కు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి శివరామ కృష్ణ తెలిపారు. బస్‌స్టాప్ తొలగించిన చిత్రాలను చరవాణిలో చూపించారు. ఘటనపై చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు.

నవతెలంగాణ-కాప్రా



ఉప్పల్ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ బీసీలకు ఇవ్వాలి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్ బీసీలకు ఇవ్వాలని బలవంత చారి అన్నారు. సోమవారం ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కులాల సభ్యులతో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బలవంతచారి మాట్లాడుతూ.. భారత ప్రధాని మోడీ అలోచనతో అమిత్‌షా తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించినందున వారికి ధన్యవాదాలు తెలిపారు. 75 సంవత్సరంలో ఇప్పటి వరకు మన రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి లేక పోవడం బాదాకరం అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి అగ్రవర్ణాల అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. బీజేపీ నుంచి బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన ఉప్పోజి బలవంతాచారికి టికెట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ మత్స్య సంఘం కార్యదర్శి శ్రీ మరెడుపక రామేష్ చారి, జాజుల నాగేశ్వర్ గౌడ్, బింగి దశరథ్ గౌడ్ తదితరులున్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



- జవహర్‌నగర్ సీఐ సీతారాం

నవ తెలంగాణ-జవహర్‌నగర్

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని జవహర్ నగర్ సర్కిల్ సీఐ సీతారాం అన్నారు. సోమవారం జవహర్ నగర్ సీఐ సీతారాం ఆధ్వర్యంలో యాప్రాల్ ప్రాంతంలో సీఐఎస్ఎఫ్ జవాన్లతో కలిసి జవహర్‌నగర్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల ఆదేశాల మేరకు ఫ్లాగా మార్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజలంతా ఎన్నికల నియామవాళిని తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు లక్ష్మణ్, అనిల్‌కుమార్ యాదవ్, వేణుమాధవ్, జవహర్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

'బీజేపీ నిరంకుశ పాలన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంది'



- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, మతవాదం, నకిలీ జాతీయవాదం మన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని, అది మన శాస్త్రీయ స్వభావం, హేతు బద్ధమైన ఆలోచన, భావప్రకటన స్వేచ్ఛపై దాడి చేస్తుం దని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర 2వ మహా సభల ప్రతినిధుల సభ కార్యక్రమం సోమవారం హిమాయత్ నగర్ లోని తెరపంత్ భవన్, కామ్రేడ్ సిద్ది వెంకటేశ్వర్లు హాల్‌లో నిర్వహించారు. తొలుత ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రారంభమైన ప్రతినిధుల సభ ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర స్వాగతం పలుకగా, ఏఐవైఎఫ్ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి అధ్యక్షత వహి ంచారు. ఆర్.తిరుమలై ప్రతినిధుల సభను ప్రారంభించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోడీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హక్కు, జీవనోపాధి సమస్యల కోసం యువత పోరాడా ల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలను దూకుడుగా అనుసరించడం వల్ల నిరుద్యో గం, అసమానతలలో తీవ్ర పెరుగుదల జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ, 9 ఏళ్లలో 18 కోట్ల ఉద్యోగాలు కల్పించే బదులు, దేశంలో యువత ఉద్యోగా లపై ఆశలు కోల్పోయే దశ కల్పించారని విమర్శించారు. ప్రశ్నించే ప్రతి ప్రజాస్వామిక గొంతుకలను అణిచివేస్తూ, దేశ వ్యతిరేక ముద్ర వేస్తున్నారని, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ మోడీ ప్రభుత్వం ఎంత అణిచివేసే ప్రయత్నాలు చేసిన యువత ప్రశ్నిస్తూ, సమస్యలపై నిలదీస్తూ స్థిరమైన పోరాటాలు కొనసాగిస్తూనే ఉండాలని సూచించారు. సర్దార్ భగత్ సింగ్ వంటి అమరవీరులే మన పోరాటాలకు మూలం అని, భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో భారతదేశ లౌకిక, ప్రజాస్వామ్య, బహుళ సాంస్కృతిక, బహువచన వ్యవస్థలను కాపాడుకోవడానికి ఏఐవైఎఫ్ ఒక శక్తివంతమైన యువజన ఉద్యమాన్ని నిర్మిం చాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆర్.తిరుమలై మాట్లాడుతూ భారతదేశం అంతటా ఉపాధి, విద్యలో యువత హక్కులను పొందే పోరాటాలలో ఏఐవైఎఫ్ ముందంజలో ఉందని గుర్తు చేశారు. సామూహిక పోరాటాల ద్వారా భారతీయ యువతలో విశ్వాసాన్ని పొంది, ఏఐవైఎఫ్ మన దేశంలో అతిపెద్ద యువజన సంస్థగా కొనసాగుతుందని తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో సంపూర్ణ ఉపాధి పొందిన వ్యక్తుల సంఖ్య పడిపోయిందని, ఈ పరిస్థితిని 'ఉద్యోగ-నష్ట వృద్ధి' గా ఆయన పేర్కొన్నారు.

మన దేశ రాజ్యాంగంలోని సారాంశాన్ని ఉనికినే సవాలు చేసే ఫాసిస్ట్ వాతావరణంలో ఉన్నామని, యువత దీనిని తీవ్రంగా ప్రతిఘటించవలసిన అవసర ముందన్నారు. యువత హక్కులు, భారతదేశం యొక్క ప్రజాస్వామ్య, లౌకిక స్వభావం, జాతీయ ఐక్యతను కాపాడటానికి ఏఐవైఎఫ్ అవిశ్రాంత పోరాటాల తరంగాన్ని ఆవిష్కరిం చాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా వామపక్ష ప్రగతిశీల సంస్థలకు ఎన్ని అడ్డంకులు వచ్చినా 'సోషలిజమే భవిష్యత్తు, భవిష్యత్తు మనది' అనే నినాదాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, ఏఐవైఎఫ్ రాష్ట్ర నేతలు నేర్లకంటి శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, శంకర్, యుగంధర్, సురేష్, రామకృష్ణ, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఏఐ చాప్టర్ హెడ్‌గా సంపత్ తుమ్మల

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఐదులక్షలకు పైగా ఉన్న రెస్టారెంట్లు, క్యూఎస్ఆర్లు, బార్లు, క్లౌడ్ కిచెన్లు, క్యాటరింగ్‌కు ప్రాతి నిధ్యం వహిస్తున్న ఇండియన్ రెస్టారెంట్ ఇండస్ట్రీ వాయిస్ అయిన 'నేషనల్ రెస్టారెంట్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్ఆర్ఏఐ) హైదరాబాద్ చాప్టర్ హెడ్‌గా సంపత్ తుమ్మల (ది స్పైసీ వెన్యూ) ఎన్నికయ్యారు. ఇంతకుముం దు ఈ పదవిని చెఫ్ శంకర్ కృష్ణమూర్తి నిర్వహిం చారని శంకర్ కృష్ణమూర్తి, కవితా మంత జాతీ య మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికయి న ట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సం దర్భంగా జూబ్లీహిల్స్‌లోని సేజ్ ఫార్మ్స్ కేఫ్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి 120 మంది రెస్టారెంట్ స భ్యులు, సిబ్బంది, పరిశ్రమలోని వ్యక్తులు రక్తదా నం చేశారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు అల్లరినరేష్, అడివి శేష్, నందినిరెడ్డి, రవితేజ రావూరి కమిటీ సభ్యులను,రక్తదాతలను సన్మా నించి మాట్లాడినట్లు తెలిపారు. ఈ శిబిరం నుంచి సేకరించిన రక్తాన్ని ఆరోహి బ్లడ్ సెంటర్‌కు అందజేయడం అభినంద నీయమనీ కొనియాడారు. ఈ సభ్యులు హైదరాబాద్ నగరంలో మరిన్ని రుచికరమైన రెస్టారెంట్లను అందుబా టులోకి తీసుకువచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సం దర్భంగా ఎన్ఆర్ఏఐ చాప్టర్ హెడ్ సంపత్ తుమ్మల మాట్లాడుతూ



భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమకు ప్రాతి నిధ్యం వహించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్ అన్ని విష యాలలో అగ్రగామిగా ఉందని, హైదరాబాద్ చాప్టర్ ఆఫీస్ బేరర్లు, మేనేజింగ్ కమిటీ (ఎన్ ఆర్ఏఐ, 2023 - 2025) వరకు కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాషి - క్లిపుర్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కో చాప్టర్ హెడ్ సందీప్ బాల సుబ్రమణియన్, సేజ్ ఫార్మ్స్ కేఫ్, గ్రీన్ ఆర్గానిక్స్, ఇన్‌కమింగ్ సెక్రటరీ, ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్, నేషనల్ మెంబర్, మేనేజింగ్ కమిటీ మెంబర్ కవితా మంత, ఫ్యాట్ పీజియన్ బడర్స్ హాస్పిటాలిటీ, ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్ కోశాధికారి కేతన్ అగర్వాల్, యుఫోరియా బేకర్స్, ఎన్ఆర్ఏఐ హైదరాబాద్, మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవ తెలంగాణ - ముషీరాబాద్

అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షి తులవుతున్నారు. ఇతర పార్టీల నుంచి చేరికలు జరుగుతు న్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు, రాష్ట్ర నాయకులు షరీపుద్దీన్‌ల ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఠా గోపాల్ హాజరై తాజ్ అనే యువకుడి బృందానికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కెసిఆర్, ముషీరాబాద్‌లో నేను గెలవడం ఖాయమన్నారు. హ్యాట్రిక్‌తో ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఠా జైసింహ, నాయకులు సబిల్ అహ్మద్, చాంద్ పాషా, హాజి, శంకర్ గౌడ్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీలో చేరిన యువకులు



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడాలోని కృష్ణకాంత్ పార్క్ వద్ద, ఆదివారం రాత్రి పలు డివిజన్ల నుండి సుమారు 200 మంది యువకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం స్థానిక నాయకుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని మహిళలు, యువకులు స్వయంగా వచ్చి ఉత్సాహంగా పార్టీలో చేరారన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పార్టీ నాయకులకు, అనర్హులకు ఇచ్చారని, అసలైన లబ్ధిదారులకు దళితబంధు, బీసీ బందు, డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని, ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని, 30న జరిగే ఓటింగ్‌లో పాల్గొని ప్రతి ఒక్కరు బీజేపీని గెలిపించాలని ఈ సందర్భం గా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జూటూరు కీర్తి రెడ్డి, కిలారి మనోహర్, గంగరాజు, కొలను సత్యానారాయణ, ప్రేమ్, రూప, తదితరులు పాల్గొన్నారు.

ఈఆర్వోలతో కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ- సిటీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారులకు కొన్ని సూచనలు సలహాలు చేశారు. వాటికి అనుగుణంగా హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎలక్టోరల్, రిజిస్ట్రేషన్ అధికారులతో (ఈ ఆర్ ఓ) కలెక్టర్ ఛాంబర్‌లో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అభ్యర్థనలు, అభ్యంత రాల పరిష్కారాలపై, బిఎల్ఓల ద్వారా ఫామ్ 12డి పంపిణీ, స్టిక్కర్స్, పాంప్లెట్ పంపిణీ పురోగతి పై, ఎపిక్ కార్డుల పంపిణీలో జరుగుచున్న జాప్యంపై, ఓటర్ల ఫోన్ నెంబర్ సేకరణ, ఓటర్ జాబితాలో విపిల గుర్తింపు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఈఆర్ఓ లను ఆదేశించారు. ఏమి అయినా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు.

17

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

మంగళవారం | అక్టోబర్ 31 2023 | www.navatelangana.com

బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఎంపీ, గోవా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సదానందంతోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఆర్ కే. శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెకె శేఖర్ శేఖర్ యాదవ్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు కుత్బుల్లాపూర్ బిజెపి ఇన్చార్జ్ ఎంపి. సదానందం మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని వారి మాటలు నమ్మొద్దని తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అరకాల సుధ, జిల్లా నాయకులు కూర పరుశురాం, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జల్‌పల్లి మునిసిపల్‌పై కేసీఆర్‌కు ప్రత్యేక అభిమానం

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్ పల్లి మున్సిపల్ పై సీఎం కేసీఆర్ ప్రత్యేక అభిమానం ఉందని,ఈ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. యువ నాయకులు కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న షాహిన్ నగర్ లో పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపల్ పై సీఎం కేసీఆర్ ప్రత్యేక అభిమానం ఉందని,ఈ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించారన్నారని తెలిపారు.ప్రతీ ఓటరును కలిసి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరించి, కారు గుర్తుకు ఓటు వేయించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ ప్రాంతంలో ఐటి కంపెనీల రాకతో రూపురేఖలు మారిపోతాయని,40 ఎకరాలు ఇప్పటికే కేటాయించామన్నారు. నియోజకవర్గములో మొత్తం 15000ల చెక్కులలో 4000 మందికి జల్ పల్లి షాది ముబారక్ చెక్కులు జల్ పల్లిలో అందించామన్నారు. సీఎం కేసీఆర్ ఈ ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తారన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రూ.5 కోట్లు నిధులు కేటాయించామన్నారు.పహాడీ షరీఫ్ దర్గాకు రూ.14 కోట్లతో ర్యాంప్ రోడ్డుకు నిధులు మంజూరు చేశామని పనులు పూర్తి చేయటం జరిగిందన్నారు.యువనేత కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జల్ పల్లిలో మంత్రి సబితమ్మ ఆధ్వర్యంలో ఉహాలకందని అభివృద్ధి జరిగిందన్నారు.బడ్జెట్ లో మైనార్టీలకు అధిక నిధులు కేటాయింపులు ఇచ్చారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో, హైదరాబాద్ లో శాంతి భద్రతలు ఎంతో మెరుగ్గా ఉన్నాయని,నీటి సమస్యతో పాటు దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు.జల్ పల్లి బీఆర్ఎస్ కు కంచుకోట అని,మరింత అభివృద్ధి కోసం సబితమ్మ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్,కౌన్సిలర్లు శంశోద్దిన్,పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దంతులూరి వెంకాయమ్మ నూరు వసంతాల వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్

ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ళ మండలం, కలువపూడి గ్రామంలో జన్మించినటువంటి దంతులూరి వెంకాయమ్మ నూరు సంవత్సరంలోకి అడుగు పెడుతున్న చేసుకున్న సందర్భంగా కొంపల్లిలోని మినిర్వా గ్రాండ్ హెూటల్లో సోమవారం కుటుంబ సభ్యుల మధ్య ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంతెన పెదరామరాజు సుందరమ్మ ల మొదటి సంతానం గా పశ్చిమగోదావరి జిల్లాలో ఆమె జన్మించారు. అల్లారు ముద్దుగా పెంచినటువంటి తల్లిదండ్రులు 1940వ సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా, రాజోలు మండలం, చింతలపల్లి పంచాయతీ పోతుమట్ల గ్రామంలో సోమరాజుతో వివాహం జరిపించారు. దంపతులు పెదరామరాజు, ప్రభావతి దేవి ,సత్యానారాయణ రాజు , అమ్మాజీ,సుందరం,రంగమణి, విష్ణుమూర్తి రాజు, శ్రీనివాస రాజు,సావిత్రి,శివాజీ రాజు,నాగిని దేవి,తాతరాజులకు జన్మనివ్వడం జరిగింది. శ్రీ దంతులూరి వెంకాయమ్మ కి 100 సంవత్సరాల పూర్తైన సందర్భంగా మనవలు మునిమనవరాలు, మునిమనవలు సుమారు 5 తరాల వారందరూ 200 మంది కలిసి నూరు వసంతాల మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో 500 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో, తన కుటుంబ సభ్యుల మద్దతుతో పేదలకు అన్నదానం చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని, అన్ని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ముజీబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సంఘం పర్వతాలు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఖాలీద్ అహ్మద్, బొల్లిగిద్ద శంకర్, వైదిక్ శస్త్ర, ఆస్పత్రి కార్యదర్శి బి.శివ కుమార్, ఈఎస్ఐ రాజ్‌కుమార్, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మొహమ్మద్ హబీబ్ చావుష్ పాల్గొన్నారు.

నవంబర్ 4 నుంచి జీ థియేటర్ క్లిఫ్‌హ్యాంగర్ 'షడ్యంత్ర'



నవతెలంగాణ-సిటీబ్యూరో

కొన్ని ఉత్తమ సస్పెన్స్ థ్రిల్లర్‌లు దక్షిణ భారతదేశంలోనే రూపొందించబడ్డాయి" అని వెల్లడించిన కునాల్ రాయ్ కపూర్ అన్నారు. జీ థియేటర్ యొక్క క్లిఫ్‌హ్యాంగర్ 'షడ్యంత్ర'లో నటించిన ఈ నటుడు, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లోని ప్రేక్షకులను ఆకట్టుకునేలా అత్యంత ఉత్కంఠ భరితమైన కథనం ను ఇది కలిగి ఉందని వెల్లడించారు.2006లో 'ది ప్రెసిడెంట్ ఈజ్ కమింగ్' అనే కామెడీకి దర్శకత్వం వహించిన కునాల్ రాయ్ కపూర్, 'జస్ట్ మొహబ్బత్' (1997), 'ముంబయి కాలింగ్' (2009), మరియు 'ఢిల్లీ బెల్లీ ' (2011), 'యే జవానీ హై దీవానీ' (2013), అనేక చిత్రాలలో ప్రతిభా వంతుడైన నటుడిగా తనను తాను నిరూపిం చుకున్నాడు. జీ థియేటర్ఉత్కంఠభరితమైన టెలిప్లే, 'షడ్యంత్ర'లో పరిశోధనాత్మక పోలీసు అధికారిగా ముఖ్యమైన పాత్ర పోషించిన ఆయన , దాని ఆకట్టుకునే కథాంశం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టెలిప్లేకి గణేష్ యాదవ్ దర్శకత్వం వహించారు. హీనా ఖాన్, చందన్ రాయ్ సన్యాల్, శ్రుతి బాప్నా కూడా దీనిలో నటించారు. ఇది నవంబర్ 4న ఎయిర్‌టెల్ థియేటర్, డిష్ టీవీ రంగ్‌మంచ్ యాక్టివ్, డి2హెచ్ రంగ్‌మంచ్ యాక్టివ్‌లలో ప్రసారం చేయబడుతుంది.

బ్రెయిన్ స్ట్రోక్ నుంచి 50 ఏండ్ల వ్యక్తిని రక్షించిన సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మల్టీడిసిప్లినరీ టీమ్ మేనేజ్‌మెంట్ గురించి మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావిం చాల్సిన అవసరం వుంది. 50 ఏండ్ల పురుషుడు అధిక రక్తపోటుతో ఈఆర్‌లో కనిపించాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఇంట్యూబేషన్, ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం ఏర్పడింది హాస్పిటల్ లో చేరిన తర్వాత, శ్రీ సాయినాథ్ శెట్టి "లెఫ్ట్ కాడేట్" అని పిలువబడే , మెదడులోని నిర్దిష్ట ప్రాంతంలో రక్తస్రావం కలిగి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ రక్తస్రావం మెదడులోని జఠరికలలోకి విస్తరించింది. న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ రెడ్డి సనారెడ్డి, నిపుణుల మార్గదర్శ కత్వంలో, ప్రత్యేక వైద్య బృందం పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించడానికి సాధారణ అనస్థీషియా కింద రైట్ ఫ్రంటల్ ఎక్స్‌టర్నల్ వెంట్రిక్యులర్ డ్రెయిన్ విధానాన్ని వేగంగా నిర్వహించింది. ఈ ప్రక్రియ విజయ వంతమైంది. శస్త్రచికిత్స అనంతర కాలంలో, శ్రీ శెట్టి సర్జికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఖచ్చితమైన సంరక్షణ, పర్యవేక్షణను పొందారు. ఈ డ్రెయిన్ తొలుత మొదటి 24 గంటల్లో 140 ఎంఎల్ సేకరించింది, తరువాతి రెండు రోజులలో క్రమంగా 30 ఎంఎల్, శస్త్రచికిత్స తర్వాత 4 రోజులలో 5 ఎంఎల్ కు తగ్గింది.



పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి



బ్రాహ్మణ ప్రముఖ నాయకులు బసవరాజు

నవతెలంగాణ-వనస్థలిపురం

రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోయేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఫేస్ 1లో నున్న రామాలయంలో బ్రాహ్మణ వధూవరుల 15వ వార్షిక పరిచయ వేదిక ఘనంగా జరిగిందని అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్ రావు, నందిరాజు లక్ష్మీ నారాయణ తెలియ చేశారు.అసోసియేషన్ సభ్యులు వేదిక పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో 527 బ్రాహ్మణ యువత వివాహం కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రాహ్మణ ప్రముఖ నాయకులు బసవరాజు మాట్లాడుతూ పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవత్తిగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థికంగా వెనకబడ్డ బ్రాహ్మణులు ప్రభుత్వ రాయితీలు పొందే విధంగా కుల, ఆదాయపు ధ్రువ పత్రాలు పొందాలని హితవు పలికారు. బ్రాహ్మణ యువత సంపాదనే ధ్యేయంగా కాకుండా శాఖా బేధాలు మరచి యుక్త వయస్సులో వివాహాలు చేసుకోవాలని కోరారు. సమాజంలో ప్రజలకు ఆధ్యాత్మిక సేవ చేస్తున్న పురోహితులకు పెండ్లీలు లేటు కావటం విచారించ తగ్గ విషయ మన్నారు.

ఈ సందర్భంగా తెనాలిలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల పద్య పౌరాణిక పరిషత్తు నాటకాల్లో విశేష ప్రతిభ చూపి బంగారు వీణ పొందిన బ్రాహ్మణ కళాకారులు సాధు శ్యాం ప్రసాద్,దా మారంరాజు రామచంద్ర రావు,చిట్టి బాల నాగేశ్వర రావు లను అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. అంతకుముందు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న పరిచయ వేదికలో దాదాపు 23 వధూవరులకు వివాహం నిశ్చమయ్యే అవకాశముందని తెలియచేశారు. వేదిక నిర్వహణలో గొల్లపూడి రాజేశ్వర రావు, శేషా చలపతి,సత్యనారాయణ మూర్తి,నారాయణ రావు పాల్గొన్నారు. కార్యవర్గ నిర్వహణ సభ్యులు వాసుదేవ రావు,గాదిరాజు ప్రసాద్, అడ్వకేట్ రమణ,ప్రభల, పీవీబీడీ శర్మ,బి యస్ ప్రసాద్,వేదిక కన్వీనర్ చంద్ర శేఖర్ రావు,ఉదయ ప్రింటర్స్ అధినేత ప్రభాకర రావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన



- సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ
- పోస్టర్ ఆవిష్కరించిన నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామ్రాజ్యవాద శక్తుల అండతో గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న క్రూరమైన దాడులను సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనాకు సంఘీభావంగా వచ్చేనెల ఒకటో తేదీన ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు ప్రకటించాయి. అందుకు సంబంధించిన పోస్టర్‌ను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షులు కెఎన్ ఆశాలత, పి ప్రభావతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, సహాయ కార్యదర్శి కె అశోక్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్, మల్లు లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ అఖిల భారత కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా వచ్చేనెల ఒకటిన అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో పాలస్తీనా ప్రజలకు సంఘీభావ ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాదం అండతో ఇజ్రాయిల్ దురంహకారంగా వ్యవహరి స్తున్నదని విమర్శించారు. గాజాలోని పాఠశాలలు, ఆస్పత్రులపై అమానుష దాడులకు పాల్పడుతున్నదనీ, పిల్లలు, మహిళలు అనేక మంది ప్రాణాలు కోల్పోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎనిమిది వేల మంది మరణించారనీ, 14 లక్షల మంది నిరాశ్రయులయ్యారని చెప్పారు. మానవత్వంతో ఆలోచించి ఈ దాడులను ఇజ్రాయిల్ ఆపాలని డిమాండ్ చేశారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాలస్తీనా ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా సహకారం అందించలేని పరిస్థితి ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానంలో భారత్ ఓటింగ్‌లో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చేనెల ఒకటిన నిర్వహించే ప్రదర్శనలో సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు.

టీడీపీకి కాసాని రాజీనామా

- త్వరలో భవిష్యత్ కార్యాచరణ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

తెలంగాణలో టీడీపీకి బిగ్ షాక్. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు పంపించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ వద్దని అధిష్టానం చెప్పడంతో కాసాని అసంతృప్తికి లోనయ్యారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ఈ మేరకు అమీర్‌పేటలోని తన నివాసంలో కాసాని మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీకి చంద్రబాబు నాయుడు ఆసక్తి చూపడంలేదని వాపోయారు. గత కొద్ది రోజులుగా బాబు, లోకేష్‌ను సంప్రదించినా ఎటువంటి సమాధానం రాకపోవడంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న సమయంలో పోటీ చేయాలా వద్దా అని తేల్చుకోలేక పోవడం, పార్టీ నేతల నుంచి స్పష్టత లేకపోవటమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ ఫలితంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు.

బాబు జైలుకు వెళ్లడం బెయిల్ రాకపోవడం కారణమా ?

చంద్రబాబు జైలుకు వెళ్లడంతో టీడీపీకి తిప్పలు తప్పడం లేదని కాసాని తెలిపారు. ఎన్నికల కోసం పార్టీ నేతలు ఐదేండ్లుగా ఎదురు చూసిన వారికి అన్యాయం జరిగిందని వివరించారు. ఈ కారణం గా బీసీలకు అధిక సీట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని మొదటి నిర్ణయం చేసినా ఆటువైపు అడుగులు వేయలేదు. ఇది ఇలా ఉంటే ఏపీ లో బీజేపీ, జనసేన తో కలిసిపోటీ చేయడం తెలంగాణలో పోటీకి దూరంగా ఉండటం కొద్ది మంది నేతలు కాంగ్రెస్‌కు ఓట్లు వేయాలని చెప్పడంతో ఈ దూరం పెరిగినట్టు తెలుస్తుంది.

నేడు రాష్ట్రానికి ప్రియాంకగాంధీ రాక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ రాష్ట్ర పర్యటనకు రానున్నారు. మంగళవారం (అక్టోబర్ 31న) ఆమె పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు నియోజక వర్గాలలో పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ఆమె ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు దేవరకద్రకు చేరుకొని మహిళలతో సమావేశమై టీపీసీసీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రియాంక ప్రచారం చేస్తారు. సాయంత్రం 4.30 గంటలకు కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో పాలమూరు ప్రజా భేరి సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

గౌలిపుర కబేలా స్థలాన్ని రక్షించాలి

తప్పుడు అఫిడవిట్ దాఖలుపై విచారణ చేపట్టాలి

- భూ కబ్జాదారులు, అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సహకరించిన వారిని సస్పెండ్ చేయాలి : సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ గౌలిపుర మున్సిపల్ పరిధిలోని కబేలా స్థలాన్ని కబ్జా నుంచి రక్షించాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ స్నేహా అంబరీష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిజాం కాలం నుంచి గౌలిపుర మున్సిపల్ కబేలా ఉందన్నారు. 4.2 ఎకరాల స్థలంలో ఉన్న దాదాపు రూ.100 కోట్ల విలువైన కబేలా అతి పురాతనమైందని చెప్పారు. 2003లో హైకోర్టు ఆదేశాలతో అన్ని కబేలాలతోపాటు గౌలిపుర కబేలా కూడా మూతపడిందన్నారు. తదనంతరం గౌలిపుర కబేలా ఆధునీకరణ కోసం జీహెచ్ఎంసీ రూ.7 కోట్లు కేటాయించి 95 శాతం పనులు పూర్తి చేసిందని గుర్తు చేశారు. 1954-55 నుంచి రెవెన్యూ పహాణి రికార్డుల్లో 4.2 ఎకరాల కబేలా ఉన్నట్టు నమోదైందన్నారు. కొందరు కబేలా స్థలంతోపాటు చుట్టూ ఉన్న శ్మశాన వాటిక స్థలాన్ని కూడా కబ్జా చేయడానికి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2010లో భూకబ్జాదారులకు అనుకూలంగా కబేలా స్థలంతో పాటు 8 ఎకరాల భూమిని హైదరాబాద్ కలెక్టర్‌గా వున్న నవీన్ మిట్టల్ అక్రమంగా మ్యుటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నవీన్ మిట్టల్ చేసిన మ్యుటేషన్ తప్పని నిర్ధారిస్తూ తదనంతరం వచ్చిన కలెక్టర్ ఎన్ఎస్ గుల్జార్ ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు.

కబేలా భూమితో పాటు మరికొన్ని ప్రభుత్వ భూములను కూడా అక్రమంగా మ్యుటేషన్ చేశారని నవీన్ మిట్టల్‌పై రాష్ట్ర ప్రభుత్వం చార్జిషీట్ నమోదు చేసిందన్నారు. కోర్టులో కేసులు కొనసాగుతుండగానే రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు గౌలిపుర కబేలా అక్రమ మ్యుటేషన్‌కు వ్యతిరేకంగా అఫిడవిట్ దాఖలు చేస్తూ వచ్చారని చెప్పారు. అయితే, నవీన్ మిట్టల్ సీసీఎల్ఏగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెవెన్యూ అధికారులు హైకోర్టులో భూ కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు. 4.2ఎకరాల గౌలిపుర మున్సిపల్ కబేలా స్థలం జీహెచ్ఎంసీదే కాదంటూ అఫిడవిట్ దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కా డాక్యుమెంట్లతో అనేక సార్లు వివిధ కోర్టుల్లో అఫిడవిట్ దాఖలు చేసిన అధికారులే 2022, ఫిబ్రవరిలో మొదటిసారీ కబేలా స్థలంతో తమకేమీ సంబంధం లేదని, మమ్మల్ని కేసు నుంచి తప్పించండి అంటూ జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ పేరుతో అఫిడవిట్ దాఖలు చేశారని వివరించారు. ఇలా జీహెచ్ఎంసీ అధికారులు భిన్నంగా వ్యవహరించడంతో హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసిందన్నారు. ఈ క్రమంలో హైకోర్టులో జీహెచ్ఎంసీ ఓడిపోవాల్సి వచ్చిందన్నారు. అయినా, భూకబ్జాదారులకు అనుకూలంగా గత నెలలో తీర్పు వచ్చిందన్నారు.

కబ్జాదారులతో కొందరు అధికారులు కుమ్మక్కై భారీ భూస్కాంలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసిన వ్యవహారంపై విచారణ జరిపించాలని, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే జీహెచ్ఎంసీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అరెకటిక సంఘం గౌలిపుర అధ్యక్షులు యం.యశ్వంతరావు, అరెకటిక సంఘం గౌలిపుర కార్యదర్శి ఎం.రమేష్, సీపీఐ(ఎం) సౌత్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎల్.కోటయ్య, గౌలిపుర స్లాటర్ హౌస్ వర్కర్స్ యూనియన్ శివకుమార్ ఉన్నారు.

కొత్త కుట్రలకు తెర లేపుతున్న ఇరు పార్టీలు

- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- అంబర్‌పేట దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ, బీఆర్ఎస్.. కొత్త కుట్రలకు తెర లేపుతున్నాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. సీఎం కేసీఆర్‌కు ఓడిపోతామన్న భయం పట్టుకుని బీజేపీతో కుమ్మక్కై దాడులు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లుతున్నారని అన్నారు. సోమవారం గోల్నాక పెరల్ గార్డెన్‌లో జరిగిన అంబర్‌పేట కాంగ్రెస్ కమిటీ కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హింసను ప్రోత్సహించదని, గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణం త్యాగం చేశారని గుర్తు చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అంబర్‌పేటను తాను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గంగపుత్రులకు కాంగ్రెస్ సుముచిత స్థానం కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్టేడియం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ హనుమంతరావు, కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, లక్ష్మతి యాదగిరి గౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, పోలిసేని రామ్మోహన్ రావు, గడ్డం శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, కట్టెల సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌ను కలిసిన చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా నియమితులైన పీవీఎస్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిశారు.

ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అందిస్తున్న పలు ప్రజా ప్రయోజన పథకాలను ఆమెకు వివరించారు. కొత్త పోస్టులో రాణించాలని ఈ సందర్భంగా శాంతికుమారి ఆయన్ని అభినందించారు.

కేంద్రంలో 16 లక్షల ఉద్యోగ ఖాళీలు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలో 16 లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దరువు ఎల్లన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గుజరాత్ తలసరి ఆదాయం కన్నా తెలంగాణ తలసరి ఆదాయం ఎక్కువని తెలిపారు. ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీ కొంత మేరకు న్యాయం చేసిందనీ, ఇంకా చేయాల్సింది ఉందని చెప్పారు.

దరువు ఎల్లన్నకు తాను భరోసాగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. కర్ణాటకలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు చేతగాక బయటి నాయకులను రప్పించి ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ నిబద్ధత ఉన్న నాయకుడని కొనియాడారు.

కరువు పీడిత ప్రాంతంగా ఉన్న మహబూబ్‌నగర్ చేపల చెరువులు, రొయ్యల చెరువుల స్థాయికి ఎదిగిందన్నారు. అన్ని చేసిన బీఆర్ఎస్ గెలిపిద్దామా? ఏమి చేయని కాంగ్రెస్, బీజేపీ లకు ఓటు వేద్దామా? అంటూ ప్రశ్నించారు.

కరీంనగర్ కలెక్టర్‌గా పమేలా సత్పతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణ పమేలా సత్పతిని నియమించారు. అలాగే ఆ జిల్లా పోలీస్ కమిషనర్‌గా రాచకొండ కమిషనరేట్‌లో ట్రాఫిక్ డీసీపీగా పనిచేస్తున్న అభిషేక్ మహంతి నియమితులయ్యారు.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ రెండు పోస్టుల్లోని అధికారుల్ని బదిలీ చేసిన విషయం తెలిసిందే. తాజగా పై అధికారులతో ఆ పోస్టుల్ని భర్తీ చేశారు.

ఆర్టీఐ చట్టం 'డెడ్ లెటర్'గా మారుతుంది

- సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేయాలి
- కేంద్రానికి, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లోని ఖాళీలను భర్తీ చేయాలని రాష్ట్రాలను, కేంద్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఇలాంటి ఖాళీలు కొనసాగడం సమాచార హక్కు చట్టంలోని లక్ష్యాన్ని ఓడిస్తుందని కోర్టు పేర్కొంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ సమాచార కమిషన్‌లలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్ర సమాచార కమిషన్‌తో పాటు పలు రాష్ట్ర సమాచార కమిషన్‌లలో ఖాళీలపై ఫిర్యాదు చేస్తూ ఆర్టీఐ కార్యకర్త అంజలి భరద్వాజ్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. "ఈ ఖాళీలను భర్తీ చేయడంలో రాష్ట్రాలు విఫలమైతే ఆర్టీఐ చట్టం లక్ష్యాన్ని దెబ్బతీస్తుంది. చట్టం డెడ్ లెటర్ అవుతుంది. రాష్ట్ర సమాచార కమిషనర్ల ఎంపిక ప్రక్రియను ప్రారంభించే వరకు అన్ని రాష్ట్రాలు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాల స్పందనలను కోరాలని భారత అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటిని ఆదేశించారు. అన్ని కమీషన్లలో ఎన్ని ఖాళీలు ఎన్ని అప్పీళ్లు /ఫిర్యాదులు వచ్చాయనే దానిపై చార్ట్ సిద్ధం చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డీఓపీటీ)ని కోర్టు ఆదేశించింది. ఇంకా, ఖాళీల భర్తీకి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కేంద్రం, రాష్ట్రాలను ఆదేశించింది.

తెలంగాణ వంటి రాష్ట్రాలు కమిషన్‌ను రద్దు చేశాయి : ప్రశాంత్ భూషణ్

పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ, తెలంగాణ వంటి రాష్ట్రాలు దాదాపు రాష్ట్ర సమాచార కమిషన్‌ను రద్దు చేశాయని, చాలా రాష్ట్రాలు అలాంటి కేసుల్లో అప్పీలు కూడా తీసుకోవడం లేదని పేర్కొన్నారు.

సామాన్యుల సొమ్ము తిరిగిచ్చేయండి

- రాష్ట్ర ఎన్నికల అధికారులకు సీఈసీ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎన్నికలు, రాజకీయాలతో సంబంధంలేని సామాన్య ప్రజల నగదును వారికి వెంటనే అందచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో పెద్ద సంఖ్యలో సామాన్య ప్రజల సొమ్మును స్వాధీనం చేసుకోవడంపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని సీఈసీ తెలిపింది. ఇలాంటి సొమ్ముపై జిల్లా గ్రీవెన్సెస్ కమిటీల నుంచి అనుమతి రాగానే సాధ్యమైనంత త్వరగా వాటిని ప్రజలకు అందచేయాలని చెప్పింది. అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై సీఈసీ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్‌కుమార్ వ్యాస్, డైరెక్టర్ (వ్యయం) పంకజ్ శ్రీవాస్తవ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌తో పాటు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఈసీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో నామినేషన్ల ప్రక్రియ అవుతున్నందున ఏర్పాట్లన్నీ పగడ్బందీగా పూర్తి చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, సమగ్ర కంట్రోల్ రూం ఏర్పాటు, నమూనా నియమావళి, సీ-విజిల్ ప్రచారం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన బలగాలను తరలించాలనీ, ఆన్‌లైన్ ప్రచారం, అఫిడవిట్‌లు అప్‌లోడ్ చేయడం, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లనూ సమీక్షించారు. ఓటరు జాబితా, ఓటరు సమాచార స్లిప్‌లు, ఓటర్ గైడ్, పంపిణీ, పర్యవేక్షణ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీలు, గుర్తింపు లేని రాజకీయ పార్టీల జాబితాలు, నమోదై గుర్తింపు పొందని రాజకీయపార్టీలకు కేటాయించిన ఉమ్మడి గుర్తులు, ఏదైనా ఒకటి ఎన్నుకోవడానికి వీలైన జాబితా, ఎన్‌కోర్ ద్వారా ఆన్‌లైన్ నామినేషన్ల నమోదు, పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ, పంపిణీ, పర్యవేక్షకుల వ్యూహం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల వ్యయ పర్యవేక్షన నోడల్ అధికారి మహేష్ భగవత్, రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి సంజయ్‌కుమార్ జైన్, అడిషనల్ సీఈఓ లోకేష్‌కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి, పలు జిల్లాల కలెక్టర్లుచ ఎస్పీలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు టీఎస్ఈఆర్సీ అభినందనలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గించడం సరికాదనీ, అలా వ్యవహరించేవారిపట్ల చట్టపరమైన చర్యలు తప్పవని టీఎస్ఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు అన్నారు. ఇటీవల హైదరాబాద్ పాతబస్తీలోని మొఘల్‌పురా డివిజన్‌లో కరెంటు బిల్లు కట్టలేదని సర్వీస్ కట్ చేసిన విద్యుత్ సిబ్బందిపై సదరు వినియోగదారుడు కత్తితో దాడికి యత్నించిన విషయం తెలిసిందే. దీనిపై పోలీస్‌కేసు కూడా నమోదయ్యింది. ఈ ఘటనలో ధైర్యంగా విధులు నిర్వహించిన ఆర్టిజన్ మమ్మద్ అబ్దుల్ సలీం రుహీ, ఏఈ (ఆపరేషన్స్) జీ లక్ష్మీనారాయణ రాజును సోమవారంనాడిక్కడి టీఎస్ఈఆర్సీ ప్రధాన కార్యాలయంలో సత్కరించారు. చైర్మెన్ శ్రీరంగారావుతో పాటు సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్య, కార్యదర్శి నారం నాగరాజు, టీఎస్ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ స్వామి రెడ్డి సదరు ఉద్యోగులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ప్రజలు సహకరించాలే తప్ప, అవరోధాలు కల్పించకూడదని చెప్పారు. నిజాయితీగా, ధైర్యంగా విధులు నిర్వహించిన విద్యుత్ ఉద్యోగులు మరికొందరికి స్ఫూర్తిని ఇస్తారని అన్నారు.

విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి, విద్యుత్ సంస్థలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఉద్యోగులకు భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని చెప్పారు.

నేడు వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పాలస్తీనా సంఘీభావ సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ సదస్సును మంగళవారం ఉదయం పదిగంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం(ఎస్వీకే)లో నిర్వహించనున్నాయి. ఈ సదస్సులో ఆంధ్రజ్యోతి సంపాదకులు కె శ్రీనివాస్‌తోపాటు సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ(యూ), ఎస్‌యూసీఐ(సీ), ఫార్వర్డ్‌బ్లాక్, ఆర్ఎస్పీ, సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ తదితర వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ఎస్వీకే నుంచి అంబేద్కర్ కాలేజీ వరకు ప్రదర్శన నిర్వహిస్తారు.

భవిష్యత్‌లో పోటీ చేస్తా

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో పోటీ చేస్తానని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన శ్రీరామరక్షగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకం అమలవుతుందని, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతిస్తూ రైతులను ఆదుకుంటున్నారని చెప్పారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. మూడోసారి కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు పట్టం కడతారని, అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలు కేసీఆర్‌కు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. త్వరలోనే మిర్యాలగూడకు గోదావరి నీళ్లు అందుతాయన్నారు.

లండన్‌కు చేరుకున్న కల్వకుంట్ల కవిత

- ఎన్నారైలు, బీఆర్ఎస్ కార్యకర్తల ఘన స్వాగతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ మోడల్‌పై కీలకోపన్యాసం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం లండన్ చేరుకున్నారు. లండన్ విమానాశ్రయంలో కల్వకుంట్ల కవితకు ఎన్నారైలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 11.30 గంటలకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో "ఎక్స్ ప్లోరింగ్ ఇన్ క్లూసివ్ డెవలప్‌మెంట్: ద తెలంగాణ మోడల్" అనే అంశంపై కవిత ప్రసంగించనున్నారు. కీలక రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన గణనీయమైన పురోగతిపై ప్రజంటేషన్ ఇస్తారు. వ్యవసాయం, విద్యుత్తు, విద్య, వైద్యం, తాగునీరు తదితర అంశాలపై తెలంగాణ సాధించిన ప్రగతిని అంతర్జాతీయ వేదికపై ఆమె ఆవిష్కరించనున్నారు.

విపక్షాల నీచ రాజకీయాలు

- చావు రాజకీయాలు కోరుకుంటున్న ఎంపీ అరవింద్
- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు నీచ రాజకీయాలకు తెరలేపాయని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచే దమ్ములేక చావు రాజకీయాలు కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్, కేటీఆర్‌ల మీద నిజామాబాద్ ఎంపీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మనిషి పుట్టుక పుట్టిన ఎవ్వడు వేరే వాళ్ల చావు కోరుకోరని తెలిపారు. మీ ఇంట్లో వారిపై ఇదే విధంగా మాట్లాడితే ఊరుకుంటావా అని అరవింద్‌ను ప్రశ్నించారు. మళ్లీ ఇలాంటి మాటలు మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు. అసలు బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతులను పట్టించుకోవడం లేదు... తెలంగాణలో రైతులను అండగా నిలిస్తే జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.

43 మంది అభ్యర్థులతో బీఎస్పీ రెండో జాబితా

- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీని ఓడించాలని పిలుపు
- అమిత్‌షా వ్యాఖ్యలు హాస్యాస్పదం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బహుజన సమాజ్ పార్టీ రెండో జాబితా విడుదల చేసింది. ఈ నెల 3 న 20 మందితో తొలి జాబితా విడుదల చేసిన బీఎస్పీ, సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 43 మందితో రెండో జాబితా ప్రకటించింది. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానన్న అమిత్ షా వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. బీసీ కులాలకు చెందిన బండి సంజయ్ పార్టీకి అధ్యక్షుడిగా ఉంటే ఓర్వలేని బీజేపీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తానంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు.

ప్రధానిగా బీసీ ఉన్నా కులగణన చేపట్టడం లేదని గుర్తు చేశారు. బీఎస్పీ జనబలం ముందు కేసీఆర్ ధన బలం పనికిరాదన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంచే, ప్రలోభాలకు గురిచేసే పార్టీలకు ఓట్లను అమ్ముకోవద్దని కోరారు. జనాభాలో 99 శాతం పేదలకు అధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం కట్టారన్న ఆయన మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిన నాలుగేళ్లలోనే కుంగిపోవడానికి కారకులు ఇంజనీర్లా లేక కేసీఆర్ బినామీ కాంట్రాక్టర్లా? అని ప్రశ్నించారు.

'మిలిటరీ గ్రేడ్' మిక్సర్ గ్రైండర్లను పరిచయం చేసిన బజాజ్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు ఉపకరణాల బ్రాండ్, బజాజ్- పరిశ్రమలో మొట్టమొదటి 'మిలిటరీ గ్రేడ్ జార్స్'ని కలిగి ఉన్న కొత్త శ్రేణి మిక్సర్ గ్రైండర్‌లను పరిచయం చేసింది. 'అజేయమైన దృఢత్వం'తో వర్ధించబడిన మిలిటరీ గ్రేడ్ జార్‌లు వంటగది ప్రమాదాలు, పడిపోవటం వల్ల కలిగే చొట్టలు లేదా ఇతర నష్టాలని తట్టుకునేలా రూపొందించబడ్డాయి. దీర్ఘకాలంగా వినియోగదారులకు వున్న ఆందోళనను పరిష్కరిస్తూ, బజాజ్ ఇప్పుడు పరిశ్రమలో మొట్ట మొదటి విలక్షణమైన మిక్సర్ గ్రైండర్ల శ్రేణిని ఆవిష్కరించింది. ఈ 'మిలిటరీ గ్రేడ్' జార్ లు కఠినమైన పరీక్షలకు, సమగ్ర అంచనాలకు లోబడి ఉంటాయి. కఠినమైన పరీక్షల కోసం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎంఐఎల్ - ఎస్‌టీడీ810హెచ్ సైనిక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. ఇవి వినియోగదారులకు అవాంతరాలు లేని మరియు దీర్ఘకాలిక వినియోగాన్ని అందిస్తాయి. ఈ ఉత్పత్తులు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్నాయి.

టెండర్ మ్యాచ్ మేకర్ కొత్త ఫీచర్ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

సింగిల్స్ లో 75% మంది తమ డేటింగ్ జీవితం గురించి చర్చిస్తారని తేలింది. నేటి సింగిల్స్కు సహాయం చేసేందుకు, వారి డేటింగ్ డెలిబరేటర్లు ఎవరైనా లైకి కి అర్హులా కాదా అని భావిస్తుండగా, కొత్త వ్యక్తులను భేటీ అయ్యేందుకు ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ డేటింగ్ యాప్ టిండర్ ఇప్పుడు టిండర్ మ్యాచ్మేకర్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. వినియోగదారులకు ఈ కొత్త ఫీచర్ ప్రొఫైల్స్ను సిఫార్సు చేసేందుకు టిండరిని అసమకాలికంగా యాక్సెస్ చేసేందుకు స్నేహితులు, కుటుంబ సభ్యులను అనుమతిస్తుంది. ఈ ఫీచర్ 'ఫ్రెండ్ టెస్ట్'ని టిండర్లో చేర్చడం ద్వారా ఆధునిక డేటింగ్ను టీమ్ స్పోర్ట్ చేస్తోంది. పొటెన్షియల్ మ్యాచ్లను వీక్షించేందుకు, సూచించేందుకు వినియోగదారులు ఇప్పుడు టిండర్ ప్రొఫైల్ని కలిగి ఉన్నా లేదా లేకపోయినా ఇతరులను ఆహ్వానించవచ్చు.